# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 8, జూలై, 2023 | 16 పేజీలు




## బీజేపీ విజయ సంకల్ప సభకు..

# సర్వం సిద్ధం

**భారీగా ఏర్పాట్లు**

2లో..

**హాజరు కానున్న ప్రధాని నరేంద్ర మోడీ, ఇతర జాతీయ, రాష్ట్ర నాయకులు**

**ఒకరికొకరు తోడై వేలాది సమూహమై రావాలని నాయకుల పిలుపు**

వరంగల్ తూర్పు నియోజకవర్గం జూలై 7 ప్రభాతవార్త:

భారత దేశ ప్రధాని నరేంద్రమోడి ఉమ్మడి వరంగల్ జిల్లాలో నిర్వహించ నున్న మహా సభకు సర్వం సిద్ధమైందని

## ఎన్‌కౌంటర్ల సృష్టికర్త కడియం శ్రీహరి

- అతను ఎస్సీకానేకాదు.. బీసీ కులానికి చెందినవాడు
- ఆనాడు ఖల్‌నాయక్‌గా వార్తల్లోకి ఎక్కినవాడు
- కావ్య ముస్లిం బీసీ-బీ అవుతుంది..కానీ ఎస్సీకాదు
- అసలు సిసలైన నిఖార్సయిన మాదిగను నేను
- ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య

2లో..






# బీజేపీ విజయ సంకల్ప సభకు సర్వం సిద్ధం

## (మొదటి పేజీ తరువాయి..)

వాణిజ్య వ్యాపార వర్గాలు నరేంద్ర మోడీ మహా సభను విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు పిలుపునిచ్చారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సభకు వ్యాపార వాణిజ్య వర్గాలు యువతీ యువకులు మేధావులు అభిమానులు హిందూ బందువులు వేలాదిగా స్వచ్ఛందంగా కదలి రావాలని అన్నారు. దేశం కోసం ధర్మం కోసం పాటుపడేది భారతీయ జనతా పార్టీ మాత్రమేనని భారతదేశాన్ని ప్రపంచ దేశాలు గర్వించే విధంగా ప్రధమ స్థానంలో నిలబెట్టిన ఘనత నరేంద్రమోడీకే దక్కుతుందని అన్నారు. సుమారు నాలుగు వసంతాల అనంతరం ఉమ్మడి వరంగల్ జిల్లాకు భారత దేశ ప్రధాని రావడం గర్వించదగ్గ విషయం అన్నారు. పార్టీలకు కుల మతాలకు అతీతంగా నరేంద్ర మోడీ పర్యటనను స్వాగతించాలని విజ్ఞప్తి చేశారు. నరేంద్ర మోడీ పాలనను ప్రపంచ దేశాలు స్వాగతిస్తుంటే స్వదేశంలో ఆటంకాలు పరచడం అవగాహన రహితంగా మాట్లాడడం బాధాకరం అన్నారు. దేశ ప్రధాని జిల్లాకు రావడం ప్రపంచ స్థాయిలో గుర్తింపు రావడమే కాకుండా కాజీపేటలో 486 కోట్లతో ఓవర్ హులింగ్ వ్యాగన్ వర్క్ షాప్, వ్యాగన్ తయారీ యూనిట్ ప్రారంభిస్తారని దీంతో పాటు అభివృద్ధి పనులకతు శంకుస్థాపన చేస్తారని అన్నారు. ప్రత్యక్షంగా పరోక్షంగా వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఏర్పడుతాయని యువతీ యువకులు మేధావులు ఆలోచించాల్ని కోరారు.

# ఎన్‌కౌంటర్ల సృష్టికర్త కడియం శ్రీహరి



**స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 7 ప్రభాతవార్త :** కడియం శ్రీహరి దేవాదుల సృష్టికర్త కాదని ఎన్‌కౌంటర్ల సృష్టికర్త అని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ఆరోపించారు. శుక్రవారం స్టేషన్‌ఘన్‌ఘూర్ మండలంలోని తాటికొండ గ్రామంలో జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆది జాంబవంత విగ్రహ ప్రతిష్ఠ భూమి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై భూమిపూజ చేశారు. ముందుగా బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పాలాభిషేకం చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆది జాంబవంతుడు రాజుగా ఈ ద్వీపాన్ని ఏలాడని ఆనాడు ఆయన సృష్టించిన మాదిగకులం మాదిగ ఉపకులాలు, మాల కులం మాల ఉపకులాలు, విశ్వబ్రాహ్మణ కులాలు మాత్రమే ఉండేవని తెలిపారు. పాండవులు, కౌరవులు కూడా జాంబవంతుని వారసులే అని అన్నారు. ఆయన విగ్రహ ప్రతిష్ఠకు కృషిచేస్తున్న మారపాక రవి, సర్పంచ్ చల్లా ఉమాదేవి, వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డిలను అభినందించారు. సీఎం కేసీఆర్ సహకారంతో తాను నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. కడియం శ్రీహరి హయాంలో అభివృద్ధి ఏమి జరగలేదని నియోజకవర్గంలో ఎన్‌కౌంటర్లు జరిగాయని విమర్శించారు. అసలు కడియం శ్రీహరి ఎస్సీ కాదని, బీసీ అని, అదేవిధంగా ఆంధ్రకు చెందిన దూదేకుల వ్యక్తిని పెళ్లిచేసుకున్న కావ్య ఎస్సీ కాదని బీసీ-బీ అని, నిఖార్సైన మాదిగ తానేనని అన్నారు. తాను మాదిగల గురించి ప్రాణత్యాగం చేస్తానని మాలల గురించి శ్రీహరి ప్రాణత్యాగం చేస్తాడా అని సవాల్ విసిరారు. మారజోడు రాంబాబు తన బాంబ్ అని శ్రీహరి బాంబును జేబులో పెట్టుకుని తిరుగుతున్నాడని, బ్రహ్మారెడ్డి తాను విసిరిన బ్రహ్మాస్త్రమని, చింతకుంట్ల నరేందర్‌రెడ్డి తన వ్యవహారాలు చూసిన అన్న అని వీరంతా తన వారేనని కడియం శ్రీమరి నాశనానికే వారు ఆ పంచన చేరారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో 85వేల ఎస్సీల ఓట్లు ఉంటే 68వేల ఓట్లు నికార్సైన మాదిగలవేనని తెలిపారు. ఆడియో వీడియోల ద్వారా తనపై వచ్చే ఆరోపణలు కోర్టు ద్వారా ఎదుర్కొంటానన్నారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న కడియం శ్రీహరిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇండ్లలో సమావేశాలు ఏర్పాటు చేసి సీడీఎఫ్ నిధులు పంపిణీ చేసే కడియం శ్రీహరి వెంట నియోజకవర్గ ప్రజలు లేరని ఇప్పటికీ వారు తన వెంటనే ఉన్నారని ధీమా వ్యక్తంచేశారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య, చిట్ల జయశ్రీ, ఉపేందర్‌రెడినడ, రడపాక సుదర్శన్, బొమ్మిశెట్టి సరితా బాలరాజు, క్యాంప్ కార్యాలయం ఇన్‌చార్జి ఆకులకుమార్, సర్పంచ్ టి.సురేష్‌కుమార్, ఎంపీటీసీ గుర్రం రాజు, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, ఉపసర్పంచ్ మారపాక రాములు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

# తుది మెరుగులు దిద్దుకుంటున్న 1200 డబుల్ బెడ్‌రూం ఇండ్ల ప్రణాళిక

**- వేములవాడ పట్టణ అభివృద్ధిపై కలెక్టర్ అనురాగ్ జయంతితో ఎమ్మెల్యే సమీక్ష**

**వేములవాడ, ప్రభాతవార్త :**
వేములవాడలో 1200 డబుల్ బెడ్‌రూం ఇండ్ల ప్రణాళిక తుది మెరుగులు దిద్దుకుంటున్నట్లు ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు తెలిపారు. వేములవాడ పట్టణ అభివృద్ధిపై కలెక్టర్ అనురాగ్ జయంతితో శుక్రవారం ఎమ్మెల్యే రమేష్‌బాబు సమీక్ష నిర్వహించారు. పట్టణంలో మిగిలిపోయిన రోడ్లు, డ్రైనేజ్, జంక్షన్ల సుందరీకరణ, వచ్చేవారం మంత్రి కేటీఆర్ పర్యటనకు సంబంధించి సన్నాహాలు తదితర సమస్యలపై ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవిరాజు, కౌన్సిలర్ అజయ్, యాచమనేని శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షులు పుల్కం రాజు చర్చించారు. ప్రధానంగా 1200 మందికి ఇండ్ల పట్టాలు, గృహ నిర్మాణాలకు సంబంధించి విధి విధానాలను రూపకల్పన చేయడానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. విధి విధానాలు దరఖాస్తు ప్రక్రియ అధికారికంగా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమీక్షలో జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, ఆర్‌డీవో పవన్ కుమార్, జిల్లా గృహ నిర్మాణ ఇంచార్జి భాస్కర్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, ఆర్‌అండ్‌బి డిప్యూటీ ఈఈ సాంతయ్యలు పాల్గొన్నారు.

# దొంగతనాల నివారణకు ప్రత్యేక చర్యలు

**- అనుమానిత వ్యక్తుల కదలికపై ప్రజలు పోలీసులకు సమాచారం ఇవ్వండి**

**- జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జిల్లాలో చోటుచేసుకుంటున్న దొంగతనాలపై పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించి నిఘాను పటిష్టం చేయాలని జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ సూచించారు. శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి జిల్లాలో జరుగుతున్న దొంగతనాల నివారణ గురించి డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ భాస్కర్ మాట్లాడుతూ సమాజంలోని పౌరులందరికీ తమ యొక్క ఆస్తిపాస్తులు సురక్షితం అనే భరోసా కల్పిస్తూ అన్ని వనరులను సమర్థవంతంగా ఉపయోగిస్తూ ఎల్లవేళలా నిఘా వ్యవస్థను పకడ్బంధీగా అమలు పరుస్తూ విధులు పక్కగా నిర్వహించాలన్నారు. దొంగతనాల కేసుల్లో ప్రతిరోజు కేసు ఛేదన, గురించి అన్ని కోణాల్లో ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి కేసులు ఛేధించాలని సూచించారు. జిల్లాలో ఎక్కడ దొంగతనం జరిగినా నేరస్థలాన్ని సందర్శించాలని దాని ద్వారా నేరం ఎలా చేశారు. ఎవరు చేశారని తెలుసుకోవచ్చని తెలిపారు. జిల్లాలో ఉన్న అధికారులకు, సిబ్బందికి ఏ ఇన్ఫర్మేషన్ వచ్చిన అందరితో షేర్ చేసుకొని విధులు నిర్వహిం చినప్పుడు రాణించగలుగుతారు అని తెలిపారు. గ్రామాల్లో, పట్టణాల్లో, కాలనీలో అనుమానిత వ్యక్తులు సంచరిస్తే పోలీస్ వారికి సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. పోలీస్ శాఖ వారు సూచించిన సూచనలను పాటించి దొంగతనాల నివారణకు ప్రజలు సహకరించాలని ఎస్పీ కోరారు.

# దేశం బాగుండాలంటే పట్టణాలు పల్లెలు భాగుండాలన్నదే బీజేపీ ఉద్దేశం

**- మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి**



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
దేశం బాగుపడాలంటే మొదట పట్టణాలు, పల్లెలు భాగుపడాలని బీజేపీ ముఖ్య ఉద్దేశం అని, అందుకే ప్రధానమంత్రి ప్రత్యేక శ్రద్ధతో వరంగల్‌కు రావడం జరుగుతుందని మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తెలిపారు. జనగామ బీజేపీ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ వరంగల్‌కు ఎంతటి ప్రాముఖ్యత ఉందంటే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత ఢిల్లీ నుంచి మొట్టమొదటిసారిగా ప్రధానమంత్రి వరంగల్ గడ్డపై అడుగుపెట్టబోతున్నారని, గతంలో పీవీ నరసింహారావు వచ్చినా కూడా ఆయన సొంత నియోజకవర్గానికి రావడం జరిగిందన్నారు. దేశం బాగుపడాలంటే మొదట పట్టణాలు, పల్లెలు భాగుపడాలని బీజేపీ ముఖ్య ఉద్దేశం అని, అందుకే ప్రధానమంత్రి ప్రత్యేక శ్రద్ధతో వరంగల్‌కు రావడం జరుగుతుందని తెలిపారు. సిద్ధాంతాలు ఉన్న పార్టీ బీజేపీ అని, నేడు వరంగల్‌కు వస్తున్న ప్రధాన మంత్రి నరేంద్రమోడీని చూసేందుకు స్వచ్ఛందంగా అన్నివర్గాల ప్రజలు తరలివస్తున్నారని తెలియచేశారు. మోడీ సామాన్యం కాదని, ప్రపంచవ్యాప్తంగా పెంపుతుందన్నారు. ప్రధాని జేమ్స్‌మారావని మనదేశ ప్రధాని మోడీ కాళ్లు మొక్కడం ప్రపంచం మొత్తం ఆసక్తిగా గమనించిందన్నారు. ఈ రోజు ఎవరూ ఎవరికాళ్లు మొక్కరని, కానీ ఒకదేశ ప్రధాని మనదేశ ప్రధాని నరేంద్రమోడీ కాళ్లు మొక్కడం గర్వకారణం అన్నారు. కోవిడ్ సమయంలో తమ దేశాన్ని ఎవరూ పట్టించుకోవడం లేదని చైనా, అమెరికా, రష్యాను అడిగామని, అదేవిధగా ప్రధానమంత్రి నరేంద్రమోడీని రక్షించాలని విన్నవించినట్లు తెలుపగా మొత్తం జనాభాకు ఉచితంగా కోవిడ్ వ్యాక్సినేషన్ ఇచ్చారని అందుకే ప్రధానమంత్రి మోడీ పట్టుదల భారతదేశం నెంబర్‌వన్‌గా ఉండాలనే సంకల్పంతో తమ జాతి ఇవ్వడాన్ని చాటుకుంటున్నాడని తెలిపారు. నేడు ప్రధానమంత్రి సమావేశం చాలా ప్రతిష్మాత్మకమని, ప్రధానమంత్రి మోడీ బీజేపీ పార్టీ లక్ష్యాన్ని నిర్దేశిస్తారని తెలిపారు. మోడీ సభకు వృద్ధులు, మహిళలు ఎంతోమంది కార్లు, ఆటోలు, ట్రాక్టర్లలో వచ్చేందుకు తయారవుతున్నారని తెలిపారు. ఈ పార్టీకి కూడా సిద్ధాంతాలు లేవని, ఒక కమ్యునిస్టు బీజేపీకి మాత్రమే ఉన్నాయని, కాంగ్రెస్‌పార్టీకి సిద్ధాంతాలు లేవన్నారు. కాంగ్రెస్ నాయకుడు గడ్డంపెంచుకుని భారత్‌చోడో యాత్ర పేరిట తిరుగుతున్నాడని, ఆర్టికల్ 370ని రద్దుచేసి దేశాన్ని కాపాడిన ఘనత బీజేపీదన్నారు. దేశంలో చట్టాలు సమానంగా లేవని, మైనార్టీలకు చట్టాలు వేరు వారికికూడా నష్టం జరుగుతుందని, అందుకే కామన్ సివిలకూడా అవసరం అన్నారు. కాంగ్రెస్ మాత్రం ఒక్కొక్కరికి ఒక్కోచట్టం ఉండాలని కోరుకుంటుందని, దేశం, రాష్ట్రాలు బాగా కావాలంటే చిన్నరాష్ట్రాలు బాగుపడాలని, బీజేపీ గతం నుంచి చిన్నరాష్ట్రాలకు కట్టుబడి ఉందన్నారు. అభివృద్ధి పేరిట కాళేశ్వరం, సెక్రటేరియేట్ అనిచూపిస్తున్నారని అభివృద్ధి అంటే విద్యారంగం, పేదవాళ్లను ఆదుకోవడం అభివృద్ధి అని విమర్శించారు. భవనాలు చూపెట్టి అభివృద్ధి అంటే ఎలా అని ప్రశ్నించారు. ఎటువంటి ఆర్భాటం లేకుండా రూ.6వేల కోట్లతో వరంగల్ అభివృద్ధి జరుగుతుందన్నారు. కేసీఆర్ దేశం మొత్తం న్యూస్ పేపర్లలో ప్రచారం చేసుకుంటే ప్రధానమంత్రి మాత్రం ఎటువంటి ఆర్భాటం లేకుండా పర్యటన చేస్తున్నాడని విమర్శించారు. అన్ని గ్రామాల నుంచి పార్టీశ్రేణులు, అభిమానులు, అన్నివర్గాల ప్రజలు ప్రధాని సభకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు ఉడుగుల రమేష్, శివరాజ్‌యాదవ్, ముక్కెర తిరుపతిరెడ్డి, బేజాడి బీరప్ప పాల్గొన్నారు.

# అన్నను చంపిన తమ్ముడు



### -ఆస్తి తగాదాలే కారణం

**వాజేడు ప్రభాతవార్త:**
ములుగు జిల్లా వాజేడు మండలంలో దారుణమైన సంఘటన చోటు చేసుకుంది. మండల పరిధిలోని ఇప్పగూడెం గ్రామంలో మానవత్వం మరిచి అన్నను జంతువులను వేటాడే బరిసెతో తమ్ముడు పొడిచి చంపాడు. వారి తండ్రి మొడెం రామయ్య తెలిపిన వివరాల ప్రకారం మొడెం చంటి(38) మొడెం శివీజీ, ఇద్దరు కొడుకులకు ఎకరం భూమిలో చెరో అరెకరం భూమి తీసుకోమని చెప్పగా లేదు ఎకరం భూమి నాఏ కావాలి, దానిని నేను అమ్ముకుంటా అని రామయ్య పెద్ద కొడుకు అయిన మొడెం చంటి రాత్రి 10 గంటల సమయంలో తండ్రి రామయ్య తమ్ముడు శివాజీలతో మద్యం మత్తులో గొడవకు దిగాడు. దీంతో భయపడిన రామయ్య పక్కవారి ఇంటికి పారిపోగా ఇద్దరు అన్నదమ్ములు గొడవపడ్డారు. ఆ గొడవ పడుతున్న సందర్భంలో తమ్ముడు శివాజీ అన్న చంటిపై బరిసెతో దాడి చేసి పొట్టలో పొడవడంతో పేగులు బయటికి వచ్చి అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందాడు. మృతి చెందిన చంటి తల్లిదండ్రులతో, తమ్ముడితో తరచుగా గొడవపడేవాడని బంధువులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడు చంటి ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా మురుదొండ గ్రామంలోని అమ్మాయిని పెళ్లి చేసుకొని అక్కడే 15 సంవత్సరాలుగా జీవనం సాగిస్తున్నాడు.

-మృతుడికి ఓ నేర చరిత్ర కలదు

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో జీవనం సాగిస్తున్న మొడెం చంటి గత నాలుగు సంవత్సరాల క్రితం ఆ ప్రాంతంలోని ఓ మహిళపై అత్యాచారానికి పాల్పడడంతో అక్కడి పోలీసులు కేసు నమోదు చేసి కోర్టుకు పంపించారు. బెయిల్ పై విడుదలైన చంటి సొంత గ్రామమైన వాజేడు మండలం ఇప్పగూడానికి వచ్చి కొద్ది నెలలుగా తలదాచుకున్నాడు. మరలా భార్య భర్తలు వెళ్లి జీవనం సాగిస్తూనే ఆమెపై గత నాలుగు నెలల క్రితం కత్తితో దాడి చేసి తన చిన్న కొడుకుతో పారిపోయి వచ్చి ఇప్పగూడెంలో ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో రాత్రి 10 గంటల సమయంలో మద్యం సేవించి వచ్చి తమ్ముడు, తండ్రిపై గొడవ పడగా, భూమిని అమ్మకూడదు పిల్లలు ఉన్నారు కదా అని ఎంత చెప్పిన వినకుండా గొడవ పడడంతో ఇంతటి దారుణం జరిగిందని తండ్రి ఆవేదన వ్యక్తం చేశాడు. హత్యకు పాల్పడిన శివాజీ వాజేడు పోలీసులకు లొంగిపోవడంతో ఎస్ఐ అశోక్ సంఘటన స్థలానికి చేరుకొని పూర్తి వివరాలు సేకరించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేమాన్ని ఏటూరునాగారం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## నేరాలు-దారుణాలు

## హత్యల కేసులో నలుగురు వ్యక్తుల అరెస్ట్.. రిమాండ్

**బచ్చన్నపేట, జూలై 7 ప్రభాతవార్త :**
మండలంలోని పోచన్నపేటకు చెందిన మాజీ ఎంపీడీవో రామకృష్ణయ్యను హత్యచేసిన కేసులో ఇద్దరు, సదాశివపేటకు చెందిన గుండని సుభద్రను హత్యచేసిన కేసులో మరో ఇద్దరిని శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించినట్లు జనగామ ఏసీపీ దేవేందర్‌రెడ్డి తెలిపారు. నర్మెట సీఐ నాగబాబు, ఎస్ఐ శ్రావణ్‌కుమార్‌తో కలిసి ఏసీపీ మాట్లాడుతూ గత నెల 15న పోచన్నపేటకు చెందిన నల్లరామకృష్ణయ్యను హత్యచేసిన దండుగుల తిరుపతి, దండుగల రాజు అదేవిధంగా సదాశివపేటలో గుండని సుభద్రను హత్యచేసిన ఏసులో సుపారిగ్యాంగ్ సభ్యులు బూసనూరి రాజేష్, పల్లపు నవీన్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించినట్లు ఆయన వెల్లడించారు. ఇద్దరి హత్యలపై విచారణ ముమ్మరంగా కొనసాగుతుందని, దోషులు ఎంతటివారైనా తప్పించుకోలేరన్నారు.

## నర్సంపేటలో బిఆర్ఎస్ యువజన కమిటీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ



**నర్సంపేట, జులై 7, ప్రభాతవార్త**
నర్సంపేటలో బిఆర్ఎస్ యువజన కమిటీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం నర్సంపేట నియోజకవర్గానికి మెడికల్ కాలేజి మంజూరు ఇచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావుకి, కాలేజిని నర్సంపేట నియోజకవర్గానికి తీసుకురావడానికి కృషి చేసిన అభివృద్ధి ప్రధాత శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ నర్సంపేట పట్టణంలో యువత భారీ ఎత్తున పాల్గొని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పట్టణ కమిటీ అధ్యక్షుడు నాగెళ్ళి వెంకట్ నారాయణ గౌడ్, మున్సిపల్ ఛైర్మన్ గుంటి రజినీ కిషన్, పట్టణ కమిటీ సభ్యులు, పట్టణ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివచ్చిన యువతకు, మా వెంట ఉండి నడిపించిన పార్టీ పెద్దలకు, నాయకులకు యువజన కమిటీ అధ్యక్షులు రాయిడి దుశ్యంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాయిని వేణుచంద్ ధన్యవాదాలు తెలియజేశారు.

## అక్రమ అరెస్టులను ఖండించాలి

**నెక్కొండ, జులై 7, ప్రభాతవార్త**
నేడు వరంగల్ జిల్లాలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పర్యటనలో భాగంగా శాంతి భద్రతలను దృష్టిలో పెట్టుకొని పోలీసులు కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం పార్టీలో ఉన్న నాయకులను ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక్కడ అధికాంలో ఉన్న బిఆర్ఎస్, కేంద్ర ప్రభుత్వంతో యుద్ధం చేస్తున్నామని అన్నారు. నరేంద్ర మోడీతో తాడో పేడో తెల్చుకుంటాం అని పదే పదే సవాళ్లు విసిరిన బిఆర్ఎస్ నాయకులను మాత్రం పోలీసులు ఎందుకు అరెస్ట్ చేయడం లేదు. కనీసం ఆ పార్టీ నాయకులను పోలీసులు ఎందుకు అరెస్ట్ చేయడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎందుకంటే తెలంగాణ రాష్ట్రంలో బిజెపి మరియు బిఆర్ఎస్ ఒకటే అని చెప్పకనే చెప్తున్నారు. కానీ కాంగ్రెస్ నాయకులు ఇలాంటి వందల అరెస్ట్ చేసుకున్న అదిరేది లేదు బెదిరేది లేదు ఖబర్ధార్ బిజెపి నాయకులారా, రాబోయే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని అన్నారు.



## నాయకుల ముందస్తు అరెస్టు



**చెన్నారావుపేట, జులై 7, ప్రభాతవార్త**
వివిధ పార్టీల నాయకులను పోలీసులు శుక్రవారం ముందస్తు అరెస్టు చేశారు. ఈ నెల 8న ఓరుగల్లులో ప్రధాని నరేంద్రమోడి పర్యటన నేపథ్యంలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు ఆటంకాలు లేకుండా ఉండేందుకు గాను పోలీసులు చర్యలు చేపట్టారు. ఈ మేరకు యూత్ కాంగ్రెస్ మండల అద్యక్షుడు బండి హరీష్ గ్రామ యూత్ అధ్యక్షుడు లక్క రాజు, బిఎల్ఎఫ్ నాయకుడు కన్నం వెంకన్నలన పోలీసులు అరెస్టు చేసి పోలీస్టేషన్‌కు తరళించారు. అనంతరం వారిని సొంత పూచికత్తుపై పంపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి బెదిరింపులు అరెస్టులతో బయపడేది లేదన్నారు. పోలీసులను అడ్డుపెట్టుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నియంతృత్వ దోరణి అవలంభిస్తున్నాయన్నారు. ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలకు గుణపాఠం చెప్పే సమయం వచ్చిందన్నారు.

## పలు పోలింగ్ కేంద్రాల పరిశీలన



**చెన్నారావుపేట, జులై 7, ప్రభాతవార్త**
మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను రెవిన్యూ అధికారులు శుక్రవారం పరిశీలించారు. త్వరలో శాసన సభ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో రెవిన్యూ అధికారులు, అప్రమత్తమయ్యారు. ఇప్పటికే ఎలక్షన్ కమిషన్ ఆదేశాలతో ఓటర్ల నమోదు పరిశీలన ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతుంది. ఇందులో భాగంగానే పోలింగ్ బూతులలో మౌళిక సదుపాయాలు ఎలా ఉన్నాయో తెలుసుకునేందుకు ఇంచార్జి తహసీల్దార్ గద్ద మదుసూదన్ చెన్నారావుపేట గ్రామ శివారు ఈర్యతండా, అక్కల్‌చెడ గ్రామం నుండి ప్రభుత్వ పాఠశాలను సందర్శించినట్లు పోలింగ్ బూతులకు అవసరమైన వసతులు అందుబాటులో ఉన్నాయా లేవా అని పరిశీలించారు. పోలీసుల సౌకర్యార్థం పోలింగ్ బూతులను అందుబాటులో ఉంచి మౌళిక వసతులు కల్పించి చర్యలు చేపడుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఏలు కృష్ణప్రసాద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



**వెంకటాపురం (నూగూరు), జూలై 07, ప్రభాతవార్త:**
పంచాయతీ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె రెండోరోజుకి చెరుకుంది. స్దానిక బస్‌స్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసుకున్న దీక్షశిబిరంలో రోండో రోజు కార్మికులు సమ్మెను కోనసాగించారు. ఈసంద౯ర్భంగా మండల యూనియన్ అధ్యక్షుడు రంజిత్ మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వం మొండిగా వ్యవరిస్తుందని కార్మికుల డిమాండ్‌లు అయిన సిబ్బందిని పర్మినెంట్ చేయడం, మల్టీపర్‌పస్ విధానం రద్దు, కారోబార్, బిల్‌కలెక్టర్ సహాయ కార్యదర్శి గా నియమించి ఉద్యోగభధ్రత కల్పించాలని అయన డిమాండ్ చేశారు లేదంటే సమ్మెను మరింత ఉదృతం చేస్తాం అన్నారు ఈకార్య క్రమంలో పంచాయతీ శ్రీనివాస్, సుందర్‌రావు, కిరణ్, విజయ్, ప్రవీణ్ తదితరులు పాల్గోన్నారు.

## అక్రమంగా నిల్వ చేసిన బెల్లం పటిక స్వాధీనం



**నర్సంపేట, జులై 7, ప్రభాతవార్త**
డివిజన్‌లోని చెన్నారావుఎట మండలం ఉప్పరపల్లి గ్రామంతో పాటు అడ్డబాటతండాలలో అక్రమంగా నిల్వ ఉంచిన బెల్లం పటికలను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సిఐ ఆర్.నరేందర్‌లు తెలిపారు. ఉప్పరపల్లి గ్రామానికి చెందిన దేవనమోయిన అశోక్ ఇంట్లో 150 కేజీల నల్లబెల్లం, 70 కేజీల బెల్లం స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇట్టినిల్వలను అడ్డబాటతండాకు చెందిన బోడ రాజు నిల్వ చేయగా ఇద్దరిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా జీడిగడ్డతండాకు చెందిన బానోతు మోహన్ అనే వ్యక్తి గతంలో పలు కేసులలో పట్టుబడినందున చెన్నారావుపేట తహసీల్దార్ ముందు హాజరుపరిచామన్నారు. తిరిగి నాటుసారా తయారు చేస్తూ పట్టుపడటంతో అతనికి లక్ష రూపాయలు జరిమాన విధించడం జరిగిందన్నారు. ఇట్టి దాడులలో ఎస్ఐలు రాద కృష్ణ, రాజేశ్వరి, హెడ్ కానిస్టేబుల్ లింగేశ్వర్, సురేందర్‌లు పాల్గొన్నట్లు తెలిపారు.

## ముత్తారం గ్రామసభ ఏకగ్రీవం



**వెంకటాపురం(నూగూరు), జూలై 07, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని ఆలుబాక పంచాయతీకి చెందిన ముత్తారం ఇసుకక్వారీ సంబందించిన పెసా గ్రామసభను శుక్రవారంనాడు నిర్వహించారు. నర్పంచ్ పూజారి ఆదిలక్ష్మి అద్యక్షతన జరిగి ఈగ్రామసభకి సభ్యులు అధిక సంఖ్యలో హాజరై ఇసుకక్వారీని ముత్తారం మహిళ గిరిజన ఇసుకక్వారీ లేబర్ కాంట్రాక్ట్ సోసైటీకి అప్పగిస్తు చేతులులెత్తె విధానం ద్వారా ఏన్నుకున్నారు ఈగ్రామసభకు గ్రామంలో 269 ఓటర్లు ఉండగా మూడోవంతు హాజరుఅవ్వాల్సి ఉండగా 132 మంది సభ్యులు హాజరై ఎకగ్రీవంగా ఏన్నుకున్నారు ఈకార్యక్రమంలో పెసాజిల్లా కోఆర్టినేటర్ కోమరం ప్రభకర్, ఎంపిడివో అడ్డూరి బాబు, కార్యదర్శి వినోద్‌కుమార్, తదితరులు పాల్గోన్నారు.

# కాటారం వార్త



## పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి..

**-రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో పంచాయతీ కార్మికులకు సమస్యలుండవు**

**-ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు**

**కాటారం, జూలై 7, ప్రభాతవార్త**

రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో పంచాయతీ కార్మికుల సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరించడం జరుగుతుందని ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. శుక్రవారం కాటారం మండలకేంద్రంలో కాటారం మండల పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె రెండవ రోజులో భాగంగా శ్రీధర్‌బాబు పాల్గొని మద్దతు తెలిపి సంఘీభాగవం ప్రకటించారు. ఈసందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. గ్రామాలలో పంచాయతీ కార్మికులు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని అన్నారు. పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమ్మెతో వర్షాకాలంలో గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తుతాయని అన్నారు. గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్య సేవలను కార్మికులు చేయడం వల్ల మనమంతా ఆరోగ్యంగా ఉండగలుగుతున్నామన్నారు. చాలీచాలని వేతనాలతో పంచాయతీ కార్మికులు కుటుంబాలను పోషించుకోవడం భారమవుతుందని, కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎంపిపి పంతకాని సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఒన్న వంశవర్ధన్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు జాడి మహేశ్వరి-రమేష్, పంచాయతీ కార్మికులు దోమల శ్రీనివాస్, మెండ మల్లేష్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పురోగతిలో ప్రత్యేక కేంద్ర సహాయ పథకం పనులు - కలెక్టర్ అనుదీప్

**కొత్తగూడెం, జూలై 7 - ప్రభాతవార్త:**

ప్రత్యేక కేంద్ర సహాయ పథకం ద్వారా రూ.10 కోట్లతో చేపట్టిన పనులు పురోగతిలో ఉన్నా యని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. శుక్రవారం ఢిల్లీ నుంచి కేంద్ర హోం శాఖా కార్యదర్శి తీవ్ర వాద ప్రభావిత జిల్లాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులుతో చేపట్టిన పనులపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ అనుదీప్, ఎస్పీ వినీత్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కోట్ల రూపాయలతో చేపట్టిన 22 పనులు రానున్న మూడు నెలల కాలంలో పూర్తి చేస్తామని అన్నా రు. ఇప్పటి వరకు ఐదు పనులు పూర్తి కాగా మిగిలిన 17 పనులు పురోగతిలో ఉన్నట్లు ఆయన వివరించారు. గిరిజన ఇంజనీరింగ్ శాఖ, టీఎస్ఎంఐడీసీ, పంచాయతీరాజ్ ఇంజనీ రింగ్, వైద్యశాఖల, ఆస్పత్రుల సమన్వయ అధికారి, జిల్లా విద్యాధికారి ద్వారా పనులు చేపట్టినట్లు చెప్పారు. తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో మారుమూల గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు చర్యలు చేపట్టినట్లు ఆయన వివరించారు. పనులు చేపట్టిన ఆయా శాఖల అధికారులు రానున్న మూడు నెలల కాలంలో పనులను పూర్తి చేసి ధృవీకరణ నివేదికలతో పాటు నోట్‌కాం యాప్ ఫోటోలు అందజేయాలని అన్నారు. పనుల నాణ్యతను పరిశీలన చేసేందుకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు చెప్పారు. ఈ సమావేశంలో డీఎంహెచ్‌వో డాక్టర్ శిరీష, ఆస్పత్రుల సమన్వయ అధికారి డాక్టర్ గిరిబాబు, మిషన్ భగీరథ ఈఈలు తిరుమలేష్, నళిని, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ విభాగం ఈఈ తానాజీ, సెక్షన్ పర్యవేక్షకులు అనంత రామకృష్ణ పాల్గొన్నారు.

# పోడుదారులందరికీ పట్టాలందించాలి

**-మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

**-కాటారంలో 5మండాలా గిరిజనులకు పోడు పట్టాల పంపిణీ**

**-పాల్గొన్న కలెక్టర్, ఎమ్మెల్యే, ఐటిడిఏ పిఓ, జడ్పీ చైర్‌పర్సన్**



**కాటారం, జూలై 7, ప్రభాతవార్త**

అర్హులైన గిరిజనులందరికీ పారదర్శకంగా పోడుపట్టాల పంపిణీ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. శుక్రవారం కాటారం మండలంలోని మద్దులపల్లిలో గల ఎల్‌జి గార్డెన్‌లో కాటారం, మహాముత్తారం, మల్హర్‌రావు, మహదేవపూర్, పలిమెల మండలాల గిరిజనులకు పోడు పట్టాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..2006సంవత్సరంలో అటవీ సంరక్షణ చట్టం తీసుకు వచ్చిన తర్వాత జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలో గతంలో 100మందికి ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు పంపిణీ చేస్తే, నేడు జిల్లా వ్యాప్తంగా దాదాపు 3200మంది గిరిజనులకు పోడు పట్టాలు అందిస్తున్నామని, గతం కంటే దాదాపు 3రెట్లు అధిక సంఖ్యలో అర్హులైన గిరిజనులకు పారదర్శకంగా పట్టాలు పంపిణీ చేశామని కలెక్టర్ తెలిపారు. దేశంలో మరే రాష్ట్రంలో ఎఫ్ఆర్ పట్టాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించడం లేదని, తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్ ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు ఉన్న గిరిజనులకు సైతం రైతుబంధు పథకాన్ని అమలు చేస్తున్నారని, పోడు పట్టాలు అందుకున్న ప్రతి ఒక్కరికి రైతుబంధు పథకం అమలవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. గిరిజనులకు ప్రభుత్వం పోడు భూముల పట్టాతో పాటు గిరి వికాసం పథకం కింద వ్యవసాయ భూములలో ఉచితంగా బోర్లు వేయించడం జరుగుతుందని, ప్రభుత్వం గిరిజనులకు పోడు పట్టాల పంపిణీతో పాటు గిరిజన వికాసం కింత



సాగునీటి సౌకర్యం కల్పిస్తుందని పెట్టుబడి సహాయం కింద రైతుబంధు పథకం అమలు చేస్తుందని, అన్ని రకాలుగా గిరిజనులను ప్రభుత్వ సహాయం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. పోడు పట్టాలు అందుకున్న గిరిజను లకు ఆయిల్‌ఫామ్ సాగుకింద ప్రోత్సహకాలు కూడా అందిస్తామని, ఆయిల్‌ఫామ్ సాగు వల్ల అధిక లాభం పొందవచ్చని, పూర్తి సబ్సిడీపై గిరినులకు డ్రిప్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఆయిల్‌ఫామ్ మొక్కలు సైతం సబ్సిడీపై అందిస్తామని అంతర్ పంటల సాగుకు సహకారం అందిస్తామని, ప్రతి సంవత్సరం ఎకరానికి 4వేల 200ప్రభుత్వం అదనంగా అందిస్తుందని, ఆయిల్‌పామ్ సాగుపై గిరిజనులు శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు.

ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు మాట్లాడుతూ...ఎన్నో ఏండ్ల గిరిజనుల కళసాకారం అవుతున్నందుకు చాలా సంతోషంగా ఉందని, పెండింగులో ఉన్న మిగతా గిరిజనులకు కూడా పోడు పట్టాలు అందుకుంటున్న గిరిజన ఇబ్బడలకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు.

ఐటిడిఏ పిఓ అంకిత్ మాట్లాడుతూ..ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆర్ఓఎఫ్ఆర్ 2006చట్టం ప్రకారం అర్హులైన గిరిజనులకు పోడు భూముల పట్టాలు పంపిణీ చేసేందుకు గిరిజన అభివృద్ధి శాఖ, అటవీ శాఖ, రెవెన్యూ శాఖ సంయుక్తంగా బృందాలను ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి అర్హులను ఎంపిక చేసి పారదర్శకంగా పోడు భూముల పట్టా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పోడు భూములు అందుకున్న గిరిజనులకు ప్రభుత్వం రైతుబంధు అమలు చేస్తుందని, గిరి వికాసం పథకం కింద ఉచితంగా బోర్లు వేసి సాగు నీటి సౌకర్యం కల్పిస్తుందని, సిఎం కేసిఆర్ ఆదేశాల మేరకు గిరిజనుల పొలాల వద్దకు 3ఫేజ్ కరెంట్ వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ మాట్లాడుతూ..ఎన్నో ఏండ్లుగా పెండింగులో ఉన్న పోడు భూముల పట్టాలను ముఖ్యమంత్రి చొరవతో గిరిజనుల కళాసాకారమౌతుందని, మనమందరం ముఖ్యమంత్రి కేసిఆర్‌కి ఎప్పటికీ రుణపడి ఉండాలని, ఇంకా రాబోయే రోజుల్లో గిరిజనులకు అవసరమయ్యే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను ఇంకా చేపడతారని మనమంతా ముఖ్యమంత్రికి రుణపడి ఉంటామని ఈసందర్భంగా పోడు పట్టాలు అందుకున్న గిరిజనులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తు న్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో జడ్పీ సిఈఓ విజయలక్ష్మీ, జడ్పీటీసీలు, ఎంపిపిలు, సర్పంచులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, పోడు పట్టాల లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాహూల్ గాంధీకి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాం..

**-ఏఐసిసి కార్యదర్శి, ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

**-కాటారం కూడలిలో కాంగ్రెస్ శ్రేణుల మధ్య దిష్టి బొమ్మ దగ్ధం**

**కాటారం, జూలై 7, ప్రభాతవార్త**

నరేంద్ర మోడీ రాహూల్ గాంధీపై అవలంభిస్తున్న అప్రజాస్వామిక వ్యవస్థకు వ్యతిరేకంగా దిష్టిబొమ్మను కాటారం కూడలిలో దగ్ధం చేశారు ఇట్టి నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏఐసిసి కార్యదర్శి, ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. అనంతరం శ్రీధర్‌బాబు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ అగ్రనేత భావిభారత ప్రధాని రాహూల్ గాంధీపై మోడీ ప్రభుత్వం అక్రమ కేసులు నమోదు చేసి గుజరాత్ కోర్టు రాహూల్ గాంధీకి వ్యతిరేకంగా తీర్పునిచ్చిందన్నారు. రాబోయే రోజుల్లో రాహూల్ గాంధీ ప్రధాని అయ్యే అవకాశాలు ఉన్నాయని ధీమా వ్యక్తం



చేశారు. రాహూల్ గాంధీకి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని అన్నారు. మోడీ ప్రభుత్వం సిబిఐ. ఈడి, ఐటి ఉపయోగించుకొని ప్రతిపక్ష నాయకులని భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు తాటకు చప్పుళ్లకు భయపడరని అన్నారు. ఈనిరసన కార్యక్రమంలో ఎంపిపి పంతకాని సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ కాటారం మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు వొన్న వంశవర్ధన్ రావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, సర్పంచులు అంగజాల అశోక్ కుమార్, కోడి రవి కుమార్, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాలకు అండగా ఎమ్మార్పీఎస్

**- జాతీయ అధ్యక్షుడు మందకృష్ణమాదిగ**



**రాయపర్తి, జులై 7, ప్రభాతవార్త**
దళిత అణగారిన వర్గాలకు ఎమ్మార్పీఎస్, ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణమాదిగ అన్నారు. శుక్రవారం ఆయన ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 29 సంవత్సరాలు అయిన సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం తరతరాలుగా మాదిగలను జరుగుతున్న అన్యాయాలకు ఎదిరించడం కోసం 29 సంవత్సరాల క్రితం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మాదిగ హక్కుల కోసం ఏర్పడిన ఎమ్మార్పీఎస్ నేడు మానవ హక్కుల ఉద్యమంగా ఏర్పడిందని చెప్పారు. తెలుగు రాష్ట్రాలలో మానవీయ కోణంలో పోరాటం చేసే ఉద్యమంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి చరిత్రను లికించిందని అన్నారు. ఎబిసిడి వర్గీకరణ చేయకుండా బిజెపి ప్రభుత్వం మాదిగలకు అన్యాయం చేస్తుందని అన్నారు. ఈ నెల చివరి వారంలో హైదరాబాద్‌లో జరిగే ఎమ్మార్పీఎస్ మహాసభకు ప్రతి గ్రామం నుండి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి కందికట్ల విజయ్‌మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షులు రామారావు, శ్రీనివాస్, మండల అధ్యక్షుడు వాషపాక కుమార్, అయిత రాజు, మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పెండ్లి వెంకన్న, రామారావుకుమార్, చిలుమల్లస్వామి, పెళ్లి నరేష్, పెండ్లి వరుణ్, గుండె కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

# భూ క్రమబద్ధీకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి

**రెవిన్యూ ప్రిన్సిపల్ కార్యదర్శి నవీన్‌మిట్టల్**

**ఖమ్మం, జులై 7, ప్రభాతవార్త :**
జిల్లాలో భూ క్రమబద్ధీకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని రెవిన్యూ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి నవీన్‌మిట్టల్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్లు, రెవిన్యూ అధికారులు, తహశీల్దార్‌లతో వీడియో సమావేశం నిర్వహించి జీవో 58,59,76,118 కింద భూ క్రమబద్ధీకరణ, ధరణి పెండింగ్ దరఖాస్తులు, ధరణిలో నూతన ఆప్షన్‌పై ప్రిన్సిపల్ కార్యదర్శి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జీవో 59కింద గతంలో వచ్చిన ధరఖాస్తుల్లో 10లక్షల కంటే అధికంగా చెల్లించాల్సిన 1459ధరఖాస్తుదారులు ఇప్పటి వరకు చెల్లింపులు ప్రారంభించలేదని, వెంటనే వారికి నోటీసులు జారీ చేసి చెల్లింపు చేయని పక్షంలో భవన నిర్మాణాల కూల్చివేతలు ప్రారంభించాలని ఆయన సూచించారు.

# మోది విజయసంకల్ప యాత్రను విజయవంతం చేయాలి

**రాయపర్తి, జులై 7, ప్రభాతవార్త**
ప్రధానమంత్రి నరేంద్రమోడీ విజయ సంకల్పయాత్రను విజయంతం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదగాని సోమయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు వడ్లకొండ రవి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఖాజీపేట రైల్వే కోచ్ గూడ్స్ ఫ్యాక్టరీ శంకుస్థాపన వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనకు విచ్చేస్తున్న ప్రియతమ నేత ప్రధాని నరేంద్రమోడీ వరంగల్ వస్తున్న సందర్భంగా బిజెపి కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు. ప్రపంచం మెచ్చే నాయకుడు మోడి తొమ్మిది సంవత్సరాలలో ఎలాంటి అవినీతి మచ్చా లేకుండా సూపరిపాలన ఈ దేశానికి అందిస్తున్నారని అన్నారు. మన రాష్ట్రానికి కేంద్రం నిధులు ఇచ్చిన దుర్వినియోగం చేస్తూ నిమ్మకు నీరెత్తినట్లు



వ్యవహరిస్తున్నారని ఈ ప్రభుత్వానికి బుద్ది చెప్పేది బిజెపి ప్రభుత్వానికి ఉందని అన్నారు. నేడు వరంగల్ జరగబోయే సభకు నియోజకవర్గం నుండి ఐదువేల మందిని తరలిస్తున్నామని, సభను విజయవంతం చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ పూసల శ్రీమాన్, జిల్లా అధికార ప్రతినిధి గద్దం నరేందర్, బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి నూనె అనిల్, నియోజకవర్గ కన్వీనర్ ఎనగందుల శ్రావణ్, మండల ప్రధాన కార్యదర్శి బూర్గు నవీన్, ఓబీసీ మోర్చ అధ్యక్షులు పెండ్యాల గణేష్, బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి మంచాల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత లైసెన్సు మేళాను ప్రారంభించిన మంత్రి పువ్వాడ

**-సెప్టెంబర్ 23 వరకు ఉచిత దరఖాస్తులు**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
సమాజంలో ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ప్రమాద రహిత సమాజం నిర్మించాలంటే డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి అనే ఉద్దేశంతో ఖమ్మం వీడీఓస్ కాలనీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాను రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రారంభించారు. శుక్రవారం నుండి సెప్టెంబర్ 23వ తేదీ వరకు నిర్విరామంగా 2 ప్రక్రియ కొనసాగుతుందని, ఖమ్మం నియోజకవర్గ వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మంత్రి పువ్వాడ కోరారు.



లైసెన్స్ పొందటానికి అవసరమైన ఫీజు నేనే చెల్లిస్తా, ఎవరూ రూ.1 చెల్లించాల్సిన పని లేదని, ఖమ్మం నియోజకవర్గంలో అందరికీ లైసెన్స్‌లు ఉచితంగా అందజేస్తామన్నారు. ముందు లెర్నింగ్ లైసెన్స్, ఆతరువాత పర్మినెంట్ లైసెన్స్ అందజేస్తారని, ఇక్కడ స్లాట్ బుక్ చేసుకున్న అనంతరం ఆర్టీఏ కార్యాలయంలో ఫోటో దిగి, సంతకం చేసి మళ్ళీ మన క్యాంపు కార్యాలయంలో ఆయా లెర్నింగ్ లైసెన్స్ (ఎల్ఎల్ఆర్) పత్రం పొందాలని కోరారు. దినితో పాటు ఇక్కడే ఎల్ఎల్ఆర్ పొందిన యువతకు ప్రత్యేక శిక్షణ తరగతులు కూడా నిర్వహిస్తామన్నారు. అనంతరం స్లాట్ బుక్ చేసుకున్న వారికి, ఎల్ఎల్ఆర్ పొందిన వారికి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, ఆర్టీఓ కిషన్‌రావు, జిల్లా ఆర్టీఏ మెంబర్ వల్లభనేని రామారావు, ఆర్‌జేసీ కృష్ణ, కార్పొరేటర్‌లు కర్నాటి కృష్ణ, మక్బూల్, మందడపు లక్ష్మి, పకాలపాటి విజయ, దండా జ్యోతి రెడ్డి, నాయకులు పగడాల నాగరాజు, తాజుద్దీన్, తోట వీరభద్రం, కొల్లు పద్మ తదితరులు పాల్గొన్నారు.




# ఆల్‌టైం రికార్డుగా సింగరేణి నికర లాభాలు

**- 2022-23లో లాభాలు రూ.2,222 కోట్లు**

**- ప్రకటించిన సింగరేణి సీఎండీ శ్రీధర్**

**- గత ఏడాదితో పోలిస్తే 81 శాతం వృద్ధి**

**కొత్తగూడెం, జులై 7 - ప్రభాతవార్త:**
సింగరేణి సంస్థ 2022- 23 ఆర్థిక సంవత్సరంలో తన చరిత్రలోనే అత్యధికంగా 33,065 కోట్ల రూపాయల టర్నోవర్‌తో రూ.2,222 కోట్ల నిరక లాభాలను ఆర్జించి సరికొత్త రికార్డు సృష్టించింది. శుక్రవారం సంస్థ సీఎండీ ఈ వివరాలను ప్రకటించారు. ప్రతికూల పరిస్థితుల్లో కూడా అధికోత్పత్తికి కృషి చేసి అత్యధిక టర్నోవర్, లాభాలు సాధించిన కార్మికులు, ఉద్యోగులు, అధికారులకు, యూనియన్ నాయకులకు తన అభినందనలు తెలిపారు. గత ఆర్థిక సంవత్సరం 2022-23లో బొగ్గు అమ్మకాలు, విద్యుత్ అమ్మకాల ద్వారా మొత్తం రూ.3074 కోట్ల స్థూల లాభాలను ఆర్జించిందని, కాగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, ఇతర ట్యాక్సుల చెల్లింపుల అనంతరం రూ.2222 కోట్ల నికర లాభాలను ఆర్జించిందన్నారు. సింగరేణి చరిత్రలోనే ఇది ఒక ఆల్‌టైం రికార్డు, అంతకుముందు ఆర్థిక సంవత్సరం 2021-22లో సింగరేణి సాధించిన నిరక లాభాలు రూ.1227తో పోలిస్తే గత ఆర్థిక సంవత్సరం సాధించిన లాభాలు 81 శాతం అధికం. అలాగే టర్నోవర్ కూడా 2021-22 సంవత్సరంలో సాధించిన రూ.26585 కోట్లపై గత ఆర్థిక సంవత్సరం 2022-23లో సాధించిన రూ.33,065 టర్నోవర్ 24 శాతం అధికం.

**- గత తొమ్మిదేళ్లలో లాభాల్లో 430 శాతం వృద్ధి... అమ్మకాల్లో 175 శాతం వృద్ధి...**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు 2013-14 సంవత్సరంతో పోల్చితే సింగరేణి సంస్థ లాభాల్లో అబ్బుర పరిచే విధంగా 430 శాతం వృద్ధిని సాధించడం విశేషం. 2013-14లో సింగరేణి రూ.419 కోట్ల నికర లాభాలు సాధించగా, గత ఆర్థిక సంవత్సరం రూ.2,222 కోట్ల సాధించి అత్యధిక వృద్ధిని నమోదు చేసింది. ఇదే కాలంలో దేశంలోని వివిధ మహారత్న కంపెనీలు సాధించిన లాభాల వృద్ధి కన్నా కూడా సింగరేణి సాధించిన వృద్ధి చాలా ఎక్కువగా ఉంది. సింగరేణి సంస్థ 430 శాతం వృద్ధితో మొదటి స్థానంలో ఉండగా 241 శాతం వృద్ధితో పవర్ గ్రిడ్ కార్పోరేషన్ రెండవ స్థానంలో 114 శాతం వృద్ధితో పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్ మూడో స్థానంలో 86 శాతం వృద్ధితో కోలిండియా నాల్గవ స్థానంలో ఉంది.

# మేకల మల్లిబాబుపై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలి

**అఖిల భారత యాదవ మహాసభ**

**ఇల్లందు, ప్రభాతవార్త**
ఇటీవల పంది తాపురంలో జరిగిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల గొడవలో మేకల మల్లిబాబు యాదవ్‌పై పెట్టిన అక్రమ కేసును తక్షణమే ఎత్తివేయాలని అఖిల భారత యాదవ మహాసభ ఇల్లందు మండల కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నాయకులు మాట్లాడారు. ఘటనా స్థలంలో లేకున్నా మల్లిబాబుపైపై మర్డర్ కేసు పెట్టి అందులో ముద్దాయిగా చేర్చడం సరైంది కాదన్నారు. అధికార పార్టీ కక్షపూరితంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఈ కేసులో మల్లిబాబు కుటుంబ సభ్యులను సైతం తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఇది సరైంది కాదని, ఈ కేసులో పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ బిడ్డలపై అక్రమ కేసులు పెట్టడం అధికార పార్టీకి తగదన్నారు. ఈ సమావేశంలో అఖిలభారత యాదవ మహాసభ ఇల్లందు మండల అధ్యక్షులు పుట్ట ఉపేందర్ యాదవ్, పట్టణ ఉపాధ్యక్షులు మేకల నగేష్ యాదవ్, పుట్ట కొమురయ్య యాదవ్, బుర్ర వీరస్వామి యాదవ్, యూత్ నాయకులు ఈర్ల శ్రీకాంత్ యాదవ్, ముడిగ శ్రీను యాదవ్, కార్తీక్ యాదవ్, సంఘ శ్రీకాంత్ యాదవ్ రమేష్ యాదవ్, వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించిన తెలంగాణా స్వచ్ఛంధ సంస్థల సమాఖ్య

**నర్సంపేట, జులై 7, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణానికి చెందిన తెలంగాణా స్వచ్ఛంధ సంస్థల సమాఖ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నర్సంపేట పట్టణానికి మెడికల్ కాలేజి మంజూరు చేయించిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని ఘనంగా శాలువాతో సన్మానించారు. స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ ఏ దేశమైన, సమాజ మైన అభివృద్ధి చెందాలంటే విద్య, ఆరోగ్యం, మౌళిక సదుపాయాలు అనేవి ముఖ్యమైనవి. పేద వారి ఆరోగ్యానికి భరోసా ఇచ్చేవి ప్రభుత్వ ఆసుపత్రులు. ప్రతిభ ఉన్న విద్యార్థులు వైద్య విద్య అభ్యసించుటకు కార్పొరేట్ వైద్య కళాశాలల్లో లక్షలు, కోట్లు ఖర్చు అయ్యేవి. ప్రతీ



పేద విద్యార్థి వైద్య విద్యను ఉచితంగా పొందే హక్కును కేసీఆర్ ప్రభుత్వం కల్పించింది. కేసీఆర్‌ను ఒప్పించి నర్సంపేటకు వైద్య కళాశాలను మంజూరు చేయించడంలో పెద్ది సుదర్శన్ రెడ్డి కృషి మరువలేనిదని వారు కొనియాడారు. ఈ విషయంలో పెద్ది పేరు చిరస్థాయిగా నిలుస్తుందని వారు అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌళిక వసతులు అయిన టాయ్‌లేట్స్, త్రాగునీరు, శుభ్రత కల్పించి ఉపాధ్యాయుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా స్వచ్ఛంధ సంస్థల సమాఖ్య అధ్యక్షులు, ప్రతిభ సంస్థ నిర్వాహకులు గిరగాని సుదర్శన్ గౌడ్, స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, సేవా సంస్థ ప్రతినిధి బోయిని వెంకటస్వామి, ఎఎస్‌ఆర్ సంస్థ నిర్వాహకులు ఎర్రబోయిన రాజశేఖర్, వినియోగదారుల మండలి ప్రతనిధులు నాగేల్లి సారంగం గౌడ్, రాజోజు రవీందర్, లీడ్ సంస్థ నిరావహకులు కాసుల రవికుమార్, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు పిట్టల సురేందర్, కాసుల వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీలో నుంచి రాణా ప్రతాప్‌రెడ్డి సస్పెండ్

**నర్సంపేట, జులె 7, ప్రభాతవార్త**

పార్టీ క్రమశిక్షణ రాహిత్యానికి పాల్పడ్డ బిజెపి యువ నాయకుడు రాణా ప్రతాప్‌రెడ్డితో పాటు ఆయన అనుచరులను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ తెలిపారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఒక క్రమశిక్షణ కలిగిన పార్టీ అని కన్నతల్లి లాంటి పార్టీ కార్యాలయంపై మధ్యం మత్తులో దాడి చేయడం అమానుషమన్నారు. వరంగల్‌కు ప్రధాని మోడీ పర్యటన ఉన్న సందర్భంగా మాజీ ఎంపి జితేందర్‌రెడ్డి నర్సంపేటకు వచ్చి కార్యకర్తలను తరలించేందుకు సన్నాహకాలు చేస్తున్న క్రమంలో రాణా ప్రతాప్‌రెడ్డి అనుచరులు వచ్చి కార్యాలయంలో కుర్చీలు అద్దాలు ధ్వంసం చేయడం సరికాదన్నారు. బిజెపి పార్టీ క్రమశిక్షణ గల పార్టీ అని హైకమెండ్ తీసుకునే చర్యలకు ఎవరు బాధ్యులు కాదన్నారు. ఇందుకు కారకులైన రాణా ప్రతాప్‌రెడ్డి, గడ్డం అంజనేయులు, చేపూరి నాగరాజు, తడుక అశోక్, పాలడుగుల జీవన్‌లను సస్పెండ్ చేస్తున్నామని దీనిపై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఇంచార్జి శ్రీనివాస్‌గౌడ్, జిల్లా పార్టీ మాజీ అధ్యక్షులు ఎడ్ల అశోక్‌రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపెల్లి నర్సింహరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు బాల్నె జగన్, మాజీ సర్పంచ్



చిలువేరు రజిని భారతి, ఓబీసీ మోర్చా నాయకులు పంజాల రాము, బిజెవైఎం కన్వీనర్ మనీష్‌గౌడ్, గూడూరు సందీప్, రమేష్‌పాండ్య, టాకూర్ విజయ్‌సింగ్, చింతం విజయరాణి, ఠాకూర్ రవీందర్‌సింగ్, వనపర్తి మల్లయ్య, కూనమల్ల పృధ్విరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి



**దుగ్గొండి, జులై 7, ప్రభాతవార్త**

గ్రామ పంచాయతీ కార్మికులకు శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలని ఏఐఎఫ్‌డియు న్యూ రాష్ట్ర అధ్యక్షులు మోడెం మల్లేషం, జేఏసీ రాష్ట్ర కన్వీనర్ చాగంటి వెంకటయ్య అన్నారు. మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు నిరవదిక సమ్మె శుక్రవారం నాటికి రెండో రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు సంఘీభావం తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు చాలిచాలని వేతనాలతో అనేక ఇబ్బందులు పడుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. నిత్యం ఆర్థిక సమస్యలతో సతమతం అవుతున్నా ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలన్నారు. మల్టీ పర్పస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలన్నారు. పదిలక్షలు ప్రభుత్వం ఇవ్వాలన్నారు. కార్మికులను శ్రమదోపిడికి గురి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ మండల కన్వీనర్ గాదెం రాజాలు, సిఐటియు మండల అధ్యక్షుడు ముస్కు రాజు, బిక్షపతి, అశోక్‌రెడ్డి, వేముల భగవాన్‌రెడ్డి, యాకయ్య, కృష్ణమూర్తి, సాంబయ్య, రవి, చాపర్తి నర్సయ్య, లింగమూర్తి, సదయ్య, సత్యం, ముత్యాల రవి, సంకెళ్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు



**నర్సంపేట, జులై 7, ప్రభాతవార్త**

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని భారత ఐక్య విద్యార్థి సమైక్య(యుఎస్‌ఎఫ్ఐ) వరంగల్ జిల్లా కన్వీనర్ సమ్మెట వర్షన్ అన్నారు. శుక్రవారం నర్సంపేటలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అక్రమంగా అరెస్టు చేసిన మా నాయకులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన భాగంగా తెలంగాణ రాష్ట్రానికి రావడం జరుగుతుంది. ఎన్నికల ముందు వాళ్ళు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రాష్ట్రానికి రావడం సిగ్గుచేటు అని అన్నారు. తెలంగాణలో గిరిజన యూనివర్శిటీ ఏర్పాటు చేస్తామని ప్రకటించిన దాని ప్రస్తావన తీయడం లేదు. ఇలాంటి పరిస్థిలుల్లో దేశ ప్రదాని తెలంగాణ రాష్ట్రానికి రావడం సిగ్గుచేటు అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విశ్వవిద్యాలయాలను మనువాద ఆలోచనలను కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తుంది. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వాలు విద్యార్థిలోకానికి అనేక వాగ్ధానాలు కావించి ఆచరణలో పూర్తిగా వైఫల్యం చెందడం జరుగుతున్నది అన్నారు. సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉద్యోగాల ఖాళీలన్నింటిని భర్తీ చేస్తామన్న ఇప్పటివరకు వాటి ఊసే లేదు. తక్షణమే ఈ వాగ్ధానాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజు, రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముద్దునూరులో ఘనంగా తొలి ఆశాడ బోనాల పండుగ జాతర

**దుగ్గొండి, జులై 7, ప్రభాతవార్త**

మండలంలోని ముద్దునూరు గ్రామంలో కుమ్మరుల తొలి ఆశాడ భోనాల జాతర శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అద్యక్షుడు రుద్రాపు కుమారస్వామి మాట్లాడుతూ తొలి బోనం జాతర మట్టి కుండలలో బోనం హక్కును కాపాడుకోవాలన్నారు. గ్రామ దేవతలు కుమ్మరులకు మా ఇంటి ఆడపడుచులన్నారు. అనంతరం మహిళలు బోనాలతో బయలు వెళ్లి ఆ దేవునికి మొక్కులు అప్పచెప్పుకున్నారు. పిల్లా పాపలు చల్లంగా ఉండాలని సమృద్ధిగా వర్షాలు కురిసి సమృద్ధిగా చెరువులు నిండి పంటలు



బాగా పండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పాలడుగుల నాగరాజు, రాజు, మొగిళి, నాగరాజు, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు మనబడి పనులను పరిశీలించిన అడీషనల్ కలెక్టర్



**ఖానాపురం, జులై 7, ప్రభాతవార్త**

మన ఊరు మనబడి ప్రణాళికలో భాగంగా జరుగుతున్న పనులను జిల్లా అడీషనల్ కలెక్టర్ అశ్వినితానాజీ వాకాడే మండల కేంద్రంలోని పాఠశాలలో పాటు అశోక్‌నగరంలో ఉన్న పాఠశాలలో జరుగుతున్న పనులను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అడీషనల్ కలెక్టర్ మాట్లాడుతూ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. పనుల్లో జాప్యం జరిగినట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సుమనవాణితో పాటు సర్పంచ్ కవిత రవి, వైస్ ఎంపిపి ఉమా ఉపేందర్‌రెడ్డితో పాటు ఉపాధ్యాయులు అధికారులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలం



**చెన్నారావుపేట, జులై 7, ప్రభాతవార్త**

పారిశుద్ధ్య కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య అన్నారు. న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జెఎసి ఆధ్వర్యంలో చేపట్టిన నిరవదిక సమ్మె శుక్రవారం నాటికి రెండో రోజుకు చేరుకుంది. సమ్మెలో పాల్గొన్న ఈ మేరకు సొఐటియు బాధ్యులు సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు ఉదయం లేచినప్పటి నుంచి రాత్రి వరకు నిరంతరం ఉద్యమిస్తున్నారన్నారు. అలాంటి వారికి కనీస వేతనాలు ఇవ్వకపోవడం సరికాదన్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించి న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అప్పటి వరకు సమ్మె యదావిధిగా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు కంచ దూడయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బదాసి అశోక్, గర్నెపెల్లి రాజు, రాజేంద్రప్రసాద్, కుసుమ సురేష్, ఎండి. యాకుబ్‌పాషా, ఉప్పుల రవి, వెంకట్‌రెడ్డి, ప్రభాకర్, అనుమాండ్ల ఉపేందర్, పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ప్రతిపక్షాల గొంతు నొక్కలేరు

**నర్సంపేట, జులై 7, ప్రభాతవార్త**

నియంత పాలన కొనసాగిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల గొంతు నొక్కుతూ ప్రజాస్వామ్యాన్న అపహాస్యం చేస్తున్నారని అక్రమ అరెస్టులు మా గొంతులను ఆపలేవని టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. ప్రధాని మోది వరంగల్‌కు వస్తున్న సందర్భంగా స్థానిక పోలీసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు ఇతర పార్టీ నాయకులను ఒక రోజు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్టేషన్‌లో బందించారని ఇది సరైన పద్ధతి కాదన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడైన బండి సంజయ్‌ని మార్చడంలో బిఆర్ఎస్ హస్తం ఉందని మోడి ప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్నట్లు బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేయడం లేదన్నారు. ఆయనతో పాటు ఆ పార్టీ నాయకులు మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, ఎబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, మండల అధ్యక్షులు బానోతు లక్ష్మణ్‌నాయక్, పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, కౌన్సిలర్‌విజేందర్‌రెడ్డిలు ఉంటారు.

# ములుగుకు కేసీఆర్ వరాలు ..!

-హర్షం వెలుబుచ్చిన ఆదివాసీ గిరిజన సంఘాలు -మెడికల్ కళాశాలతో వైద్యం అందుబాటులోకి -పోడు పట్టాలతో ఆదివాసీ బతుకుల్లో వెలుగులు -జిల్లాను ప్రగతి పథంలో నిలబెడుతున్న సీఎం -కేసిఆర్ ప్రభుత్వానికి ఆదివాసీలు రుణపడి ఉంటారు -మేడారం పూజారులు, గిరిజన సంఘాల నాయకులు, సర్పంచ్‌ల ఫోరం



మేడారం, ప్రభాతవార్త :

ఏజెన్సీ పరంగా వెనుకబడిన ఆదివాసీ గిరిజనులు నివసించే ములుగు జిల్లాకు కేసిఆర్ వరాలు ఇవ్వడం ఎంతో అద్భుతమని ఆదివాసీ సంఘాలు, మేడారం పూజారులు, సర్పంచ్‌ల ఫోరం హర్షం వెలుబుచ్చారు. ఈ నాలుగు సంఘాల నాయకులు శుక్రవారం మేడారాన్ని సందర్శించారు. సమ్మక్క, సారలమ్మ దేవతలను దర్శించుకుని పూజలు చేశారు. ఐటిడిఏ పెసా కమిటీ కన్వీనర్ కొమురం ప్రభాకర్ మాట్లాడారు. ఎన్నడూలేని విధంగా ములుగు జిల్లాపై సీఎం వరాలు కురిపించడం ఎంతో బాగుందన్నారు. చాలా ఎండ్ల తరువాత ఆదివాసీ బతుకుల్లో వెలుగులు నింపడం జీవితంలో మర్చిపోని సంఘటనగా తాము భావిస్తున్నామని తెలిపారు. పదేండ్ల కాలంలో ఎన్నడూ తీసుకోలేని నిర్ణయాలను కేసిఆర్ తీసుకున్నారని, దశాబ్ధాల కాలంగా కాయకష్టం చేసిన పోడు భూములకు పట్టాలు ఇచ్చి మా బతుకుల్లో వెలుగులు నింపారని తెలిపారు. అంతేకాకుండా ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లాలోని మారుమూల గ్రామాలలో నివసిస్తున్న గిరిజన ప్రజలకు అనేక వ్యాధులు ప్రబలి మరణిస్తుండగా ఈ విషయాన్ని గ్రహించి ములుగు జిల్లాకు మెడికల్ కాలేజీని మంజూరు చేశారని ఎంతో అదృష్టంగా భావిస్తున్నామనాన్నరు. గిరిజన విద్యార్థులు ఉన్నత చదువులు చదివేందుకు వరంగల్, హైద్రాబాద్ వంటి నగరాలకు వెళ్ళకుండా ఉన్నత చదువులు చదివేందుకు ములుగు జిల్లా కేంద్రంలోనే యూనివర్సిటీని నెలకొల్పేందుకు ఎంతో కృషి చేశారని తెలిపారు. అంతేకాకుండా జిల్లాను ప్రగతిపథంలో నిలబెడుతున్న సీఎంకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, ఆదివాసీల సర్పంచ్‌ల ఫోరం తాడ్వాయి మండల అధ్యక్షులు గడ్డం అరుణ, సర్పంచ్‌లు చిడెం బాబురావు, పూజారి ఆదిలక్ష్మి, కుంజా గంగ, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు పొడెం శోభన్, బాబు, జడ్పీటీసీ పాయం రమణ, తదితరులు పాల్గొన్నారు.




## మల్లంపల్లిని మండలంగా ప్రకటిస్తేనే జగదీశన్న ఆత్మశాంతి

జడ్పీ చైర్మన్ కుటుంబానికి రూ.1 కోటి 50 లక్షలు ఆర్థిక సహాయం అందించిన కేటీఆర్ కు కృతజ్ఞతలు

బిఆర్ఎస్ నాయకులు,ఎంపీటీసీ మాచర్ల ప్రభాకర్,



ములుగు, జూలై 7, ప్రభాతవార్త :

ఉద్యమకారులు ములుగు జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కుసుమ జగదీశ్వర్‌కు, తెలంగాణ ఉద్యమంలో తనగొంతుతో జనాన్ని ఉర్రూతలూగించి, రాష్ట్ర ఏర్పాటులో తనవంతు కృషి చేసిన ప్రముఖ సింగర్, గిడ్డంగుల కమిటీ రాష్ట్ర చైర్మన్ సాయిచంద్‌లు అకాల మృతిచెందడంట బాధాకరమని మల్లంపల్లి సీనియర్ నాయకులు, స్థానిక ఎంపీటీసీ మాచర్ల ప్రభాకర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ద్రోణాచారి అన్నారు. మల్లంపల్లి నుండి ప్రభాకర్ ప్రభాతవార్తతో ఆయన ఫోన్‌లో మాట్లాడుతూ ఉద్యమకారులు, ప్రస్తుతం పార్టీకి జడ్పీ చైర్మన్‌గా పనిచేసిన జగదీశన్న, గిడ్డంగుల కమిటీ రాష్ట్ర చైర్మన్‌గా పనిచేసి అకాల మృతి చెందిన సాయిచంద్‌కు లకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, ఐటి శాఖ మంత్రి కేటీఆర్ ఒక్కొక్క కుటుంబానికి రూ. 1 కోటి 50 లక్షలు ప్రకటించడం హర్షణీయమని ఆయన తెలిపారు. మల్లంపల్లి గ్రామానికి చెందిన జడ్పీ చైర్మన్ జగదీశన్న చినపోయేంత వరకు కూడా మల్లంపల్లిని మండలంగా తెస్తాననే దృఢ సంకల్పంతో ఉన్నాడని, దురదృష్టవత్తు ఆయన అనుకోకుండా చనిపోవడం ములుగు జిల్లా ప్రజల తో మల్లంపల్లి గ్రామాల ప్రజలకు తీరని నష్టం జరిగిందని తెలిపారు. నిరంతరం ప్రజాసేవకే అంకితమైన జగదీశన్న ఆశయాలను కొనసాగిస్తామని ఆయన అన్నారు. అయితే జగదీశన్న మల్లంపల్లిని మండలంగా తీర్చిదిద్దడమే ఆయన లక్ష్యమని ఆ లక్ష్యంను నెరవేర్చే దిశగా మంత్రులు దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిలు సంతాప సభలో జగదీశన్న పేరున మల్లంపల్లి ని మండలంగా ప్రకటించేందుకు కృషి చేస్తామని ప్రజలకు మాట ఇచ్చారని పేర్కొన్నారు. మల్లంపల్లి మండలంగా ప్రకటిస్తే ఆయన ఆత్మకు శాంతి చేకూరడంతో పాటు ఈ ప్రాంత ప్రజలు సంతోషంగా ఉంటారని తెలిపారు. రాజకీయ కుటుంబ నేపథ్యం అయినందును జడ్పీ చైర్మన్ కుటుంబం నుండి ఒకరికి రానున్న రోజుల్లో జడ్పీటీసీ టికెట్ ఇచ్చి వారిని రాజకీయంగా ప్రోత్సహించాలని ప్రభాకర్ కోరారు.ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు బత్తుజు ద్రోణాచారి, సంతోష్, గొర్రె కుమార స్వామి, ఎండీ. చోటేమియా, మొర్రి రాజు, నల్లాల చంద్రమౌళి, శంకర్ జగదీశన్న కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఇవేం పనులు..?

-ప్రమాదకరంగా కందకాలు పనులు

-ప్రయాణికులు రద్దీగా ఉండే హైవేపై కందకాలు వదిలేసిన వైనం

-పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా అధికారులు



మేడారం, ప్రభాతవార్త ::

నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే రోడ్డు కేబుల్ పనులతో కందకాలు తవ్వి వదిలేశారని భక్తులు, ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. మేడారం సందర్శించే వందలాది మంది భక్తులు పసరా నుండి తాడ్వాయి మీదుగా మేడారం చేసుకుంటు న్నారు. అదేవిధంగా నార్లాపురం మీదుగా మేడారం సందర్శిస్తున్నారు. ఇంటర్‌నెట్‌కోసం పైపులైన్ వేసేందుకు కాంట్రాక్టర్‌లు కందకాలు తవ్వి పైపులు వేసి కందకాలు పూడ్చకుండనే వదిలేశారు. దీంతో కందకాలన్ని ప్రమాదకరంగా మారాయని ఆరోపణలు వస్తున్నాయి. సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోకుండా అశ్రద్ధ చేస్తున్నారనే పలు గ్రామాల ప్రజాప్రతినిధులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా పొరుగు రాష్ట్రాల నుండి మేడారం జాతరకు దేవతలను దర్శించుకునేందుకు వచ్చే వాహనదారులు కూడా తమ వాహనాలు అదుపు తప్పితే కందకాల్లో పడి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. ఇప్పటికైనా కందకాలను పూడ్చాలని కోరుతున్నారు.

## తెలంగాణ ఏం అభివృద్ధి చేసిందని వరంగల్ వస్తున్నారు మోడీ

-ఆదివాసీ సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఈసం రామ్మూర్తి



ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:

ఆదివాసీ సర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఈసం రాంమూర్తి శుక్రవారం నిర్వహించిన ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ.. వరంగల్‌కు విచ్చేస్తున్న ప్రధానమంత్రి మోడీ తెలంగాణకు ఏం అభివృద్ధి చేసి, మళ్ళీ ఏం హామీ ఇస్తామని వస్తున్నారు. బయ్యారం ఉక్కు కర్మాగారం ఏమైంది. వరంగల్ టెక్స్టైల్స్ పార్కు ఏమైంది. ములుగు జిల్లాలో ట్రైబల్ యూనివర్సిటీ ఏమైంది. ఇది వరకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి. తెలంగాణ ప్రజలు మిమ్ములను నమ్మేటట్లు లేరని, ఎందుకంటే గతంలో మీరు ఇచ్చిన హామీలు అమలుకాలేదని, ములుగు సమ్మక్క సారలమ్మ జాతర జాతీయ హోదా ఏమైందని, సంవత్సరానికి లక్ష ఉద్యోగాలు విద్యార్థులకు ఏమైందని, నేటు సామాన్య మానవుడు మీరు పెంచిన అధిక ధరలకు వస్తువులను కొని, జీవించలేని పరిస్థితికి తీసుకొచ్చారని, కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రధామంత్రి మోడీ ఎందుకు తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఏం చేస్తున్నది దేశ ప్రజలు గమనిస్తున్నారని, ఇప్పటికైనా వరంగల్‌కు వచ్చినప్పుడు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, అప్పుడే మోడిని తెలంగాణ ప్రజలు నమ్ముతారని, లేకుంటే కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు సరైన సమయంలో సరైన సమాధానం చెప్తారని డిమాండ్ చేసారు.

## ఉద్యమ నేతల కుటుంబాలకు బరోషా కల్పించిన మహోన్నత వ్యక్తి కేసీఆర్




ఏటూర్‌నాగారం, జూలై 07, ప్రభాతవార్త:

ఉద్యమ నేతల కుటుంబాలకు బరోషా కల్పించిన మహోన్నత వ్యక్తి సీఎం కేసీఆర్ అని, బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం ప్రకటించి అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం నిలిచిందని ములుగు జిల్లా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లా ప్రజల్లో తనదైన శైలిలో చెరగనిముద్ర వేసి అతి చిన్న వయస్సులోనే ఆకాల మరణం చెందిన జెడ్పి చైర్మన్ కుసుమ జగదీష్, గాయకుడు, బీఆర్ఎస్ నేత వేద సాయి చంద్ కుటుంబాలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటూ ఒకొక్క కుటుంబానికి రూ. 1.కోటి 50 లక్షలు ప్రకటించి వారి కుటుంబాలలో వెలుగులు నింపారని ఆయన అన్నారు. వారి కుటుంబ పరిస్థితులను, స్థితిగతులను, వారిపై ఆధారపడిన తల్లిదండ్రులు, భార్య, పిల్లలకు ఎల్ల వేళలా అండగా ఉంటామంటూ బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు ఒక నెల జీతాన్ని అందించేందుకు ముందుకు వచ్చి మానవత్వాన్ని చాటుకున్నారని అన్నారు. దివంగత నేతల కుటుంబాలకు అండగా నిలిచేందుకు కృషి చేసిన ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వరరెడ్డి, గిరిజన మరియు స్రీ సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌కు ఏటూర్‌నాగారం బీఆర్ఎస్ మండల పార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కూనూరు మహేష్ గౌడ్, ఎంపిటీసీ కుమ్మరి స్వప్న చంద్రబాబు, సర్దార్ పాషా, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మాన్యశ్రీమందకృష్ణ జన్మదిన వేడుకలు




తాడ్వాయి ప్రభాతవార్త:

నవ భారత సామాజిక ఉద్యమాల పితామహుడు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినోత్సవం, ఎంఆర్‌పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ములుగు జిల్లా తాడ్వాయి మండలం కేంద్రంలో కాటాపురం గ్రామం ఎంఆర్‌పీఎస్ అధ్యక్షులు పుల్లూరి నరసింహ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలకు ముఖ్యఅతిధులుగు జిల్లా ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా కన్వీనర్ పుల్లూరు కరుణకార్ మాదిగ ఎంఆర్‌పీఎస్ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాదిగ, ఉపకులాలకు ఆత్మగౌరవం, చైతన్యం, హక్కులు సాధించి సమాజంలోని నిరాదరణకు గురవుతున్న పేదలు, బడుగు బలహీన వర్గాల కోసం, అగ్రవర్ణాలలోని పేదల కోసం పోరాటం చేసి సంక్షేమ పథకాలు సాధించిన ఘనత ఎంఆర్‌పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగకి దక్కుతుందని అన్నారు. మాదిగల చిరకాల ఆకాంక్ష అయిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు వచ్చే పార్లమెంటు సమావేశాల్లోనే చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పుల్లూరు గౌరమ్మ, లంజపెల్లి నరసయ్య, లంజపెల్లి పెదబాబు, ఎస్ఎంఎస్ఎఫ్ ములుగు జిల్లా కన్వీనర్ వాసంపెల్లి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## మోడీ రాకను ప్రజలు పూర్తిగా వ్యతిరేకించాలి

-తుమ్మల వెంకటరెడ్డి సిపిఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి

గోవిందరావుపేట ప్రభాతవార్త:

రాష్ట్ర విభజన హామీలను అమలు చేయని ప్రధానమంత్రి మోడీ వరంగల్లు రాకను ప్రజలు పూర్తిగా వ్యతిరేకించాలని సిపిఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంఒలని పసర సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం కడారి నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా వెంకటరెడ్డి హాజరై మాట్లాడారు. తెలంగాణ ఏర్పడి 8 సంవత్సరాలు పూర్తయిన రాష్ట్రంలో విభజన హామీలు ఏ ఒక్కటి కూడా అమలు చేయాని ప్రధాని ఈనెల 8న వరంగల్‌కు వస్తున్నారని మోడీ రాకను వ్యతిరేకిస్తూ రాష్ట్రానికి రావలసిన ప్రదానమైన విభజన హామీలు ఒక ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. మోడీ రాకను వ్యతిరేకిస్తూ విభజన మీద అమలు చేయాలని, శనివారం జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పొదిల్లా చిట్టిబాబు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గొంది రాజేష్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిపిఎం పార్టీ నాయకులు అంబాల పోశాలు, క్యాతం సూర్యనారాయణ, సోమ మల్లారెడ్డి, బొచ్చు సంజీవ, గణేష్, రాజేశ్వరి, కవిత, రజిత, అశోక్ రాంబాబు, అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జంపన్న వాగు నుండి యథేచ్ఛగా ఇసుక రవాణా

### అడ్డుకున్న ప్రజలు

### కరకట్టకు పొంచి ఉన్న ప్రమాదం

**ఏటూర్‌నాగారం, జూలై 07, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జంపన్న వాగు నుండి యథేచ్ఛగా ట్రాక్టర్ల ద్వారా ఇసుక రావాణాను విచ్చలవిడిగా చేస్తున్నారని గ్రామ ప్రజలు ఆగ్రహించి ట్రాక్టర్లను అడ్డుకున్నారు. స్థానిక రామాలయం ఎదురుగా ఉన్న సమీప జంపన్న వాగు నుండి ట్రాక్టర్‌ల ద్వారా ఇసుక రవాణా చేస్తుండటంతో కరకట్టకు ప్రమాదం పొంచి ఉందని ప్రజలు అడ్డుకొని జనవాసాల మధ్య నుండి ఇసుక రవాణా చేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. అసలే గోదావరి వరదల వల్ల కరకట్టకు ప్రమాదం పొంచి ఉందంటే కరకట్ట



సమీపంలోనే ఇసుక తవ్వకాల వల్ల పెను ప్రమాదం పొంచి ఉందని గ్రామస్థులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే అధికారులు స్పందించి కరకట్ట సమీపంలో ఇసుక తవ్వకాలను నిలిపివేయాలని కోరారు. అధికారులు ఇసుక ట్రాక్టర్లకు డీడీలు కట్టించుకొని చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నా రని ఆరోపిస్తున్నారు. ఇదే అదునుగా భావించి కొంత మంది ఒక డీడీ చూపించి ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని ఆరోపిస్తున్నారు. ఇసుక అక్రమ రవాణాలో అధికారులు,సిబ్బంది పాత్ర ఉన్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. ఇసుక అక్రమ రవాణాపై నిఘా కొరవడటంతో అక్రమార్కులకు అడ్డూ అదుపు లేకుండా పోతుందని విమర్శలు వెలువెత్తున్నాయి. పలు మార్లు రెవెన్యూ అధికారులు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నా కాని పూర్తి స్థాయిలో అక్రమ ఇసుక రవాణా నిలిపివేయలేకపోతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఇంత జరుగుతున్నా రెవెన్యూ అధికారులు దృష్టి సారించకపోవడంపతో పలు అనుమానాలకు తావిస్తోంది. వెంటనే అధికారులు స్పందించి ఇసుక రవాణాపై నిఘా పెంచి అక్రమ తోలకాలను అడ్డుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## కేంద్రమంత్రిని కలిసిన త్రిలోకేశ్వర్



**నల్లబెల్లి, జులై 7, ప్రభాతవార్త** కేంద్రమంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషణ్‌రెడ్డిని మండలంలోని గుండ్లపహాడ్ గ్రామానికి చెందిన బిజెపి జిల్లా బూత్ కమిటీ జిల్లా కన్వీనర్ కల్వాల త్రిలోకేశ్వర్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మంత్రి కిషన్‌రెడ్డికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. పార్టీ భలోపేతానికి, రాభోయే రోజుల్లో బిజెపి అధికారంలోకి రావడానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నట్లు త్రిలోకేశ్వర్ తెలియజేశారు.

## సర్పంచ్ రాజారాంకు ఘన సన్మానం



**నల్లబెల్లి, జులై 7, ప్రభాతవార్త** నల్లబెల్లి గ్రామ సర్పంచ్ నానబోయిన రాజారాం ఇటీవల తన తల్లితండ్రి జ్ఞాపకార్ధం గ్రామ పంచాయతీకి వైకుంటయాత్ర రథం బహూకరించడంతో ఎంపిటిసి జన్ను జయరావు, పాలక మండలి సభ్యులు ఉపసర్పంచ్, కోఆప్షన్ సభ్యురాలు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులు సరికావు

**నల్లబెల్లి, జులై 7, ప్రభాతవార్త** దేశ ప్రధాని నరేంద్రమోడి వరంగల్ పట్టణ పర్యటన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్టు చేయడం సరైన పనికాదని ఈ అరెస్టును ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎస్ఐ ఎన్.నగేష్, ప్రధానమంత్రి నరేంద్రమోడి జిల్లా పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంచనీయన సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ నియంతృత్వ పాలనకు నిదర్శనంగా బిజెపి ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులను అక్రమంగా అరెస్టు చేసి బైండోవర్ చేయడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమని రాభోయే రోజుల్లో బిజెపి ప్రభుత్వానికి పతనం తప్పదని ఆయన పేర్కొన్నారు. కేవలం కాంగ్రెస్ నాయకులనే తప్పా బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేయకపోవడం బిజెపి, బిఆర్ఎస్ పార్టీ లోపాయికార ఒప్పందానికి నిదర్శనమన్నారు.



## అక్రమ అరెస్టులు పిరికిపంద చర్య



**హసన్‌పర్తి జూలై 7 ప్రభాతవార్త:** దేశ ప్రధాని నరేంద్ర మోడీ వరంగల్ పర్యటనకు వస్తున్న క్రమంలో సభను అడ్డుకుంటామని అభద్రత వాతావరణంతో బీఎస్పీ నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం హేయమైన చర్య అని బిఎస్పి వర్ధన్న పేట నియోజకవర్గం చాతల్ల వేణుగోపాల్ అన్నారు. ఈ సందర్భంగా అక్రమ అరెస్టులను తెలంగాణ సమాజం ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎం.సురేష్ ఆధ్వర్యంలో వారి సిబ్బందితో తెల్లవారు జామున్నే ఇంటి వద్ద అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించి నిర్బంధించడం జరిగింది. అరెస్ట్ అయిన వారిలో బి.ఎస్.పి వర్ధన్నపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి, వూరి బిండి, ఓంకార్ యాదవ్, అఖిలపక్ష నాయకులు తదితరులు ఉన్నారు.

## విద్యుత్ షాక్‌తో పాడి ఆవు మృతి



**భీమదేవరపల్లి జూలై 7 ప్రభాతవార్త:** ఇద్యుత్ ఘాతంతో పాడి ఆవు మృతి చెందిన సంఘటన శుక్రవారం మాణిక్య పూర్‌లో చోటుచేసుకుంది. మాణిక్యాపూర్ గ్రామానికి చెందిన అశోక్ అనే రైతు పశువులను మేపుతుండగా ట్రాన్స్ఫర్ వద్ద ఇనుప తీగకు విద్యుత్ సరఫరా కావడంతో పాడి ఆవు మృతి చెందినట్లు రైతు తెలిపారు. పాడి ఆవు విలువ 80 వేల వరకు ఉంటుందని ప్రభుత్వ ఆదుకోవాలని రైతు బోరున విలపిస్తూ వేడుకున్నాడు.

## మండల సిపిఐ నాయకులు హన్మకొండలో అరెస్ట్

**ఎల్కతుర్తి జూలై 7 ప్రభాతవార్త:** మండల సీపీఐ నాయకులు హన్మకొండలోని సుభేదారి పోలీస్ స్టేషన్లో అరెస్ట్ చేసినట్లు సీపీఐ నాయకులు తెలిపారు. హన్మకొండలో ఏకశిలా పార్కు వద్ద కేంద్ర ప్రభుత్వం కాజీపేట రైల్వేకోచ్ బయ్యారం ఉక్కు కర్మాగారం ములుగులో గిరిజన యూనివర్సిటీ విభజన హామీలను నెరవేర్చాలని ధర్నా అనంతరం అరెస్టయినా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కలపల్లి శ్రీనివాసరావు సిపిఐ కార్యదర్శి కర్ర బిక్షపతి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ ఊటుకూరి రాములు నిమ్మల మనోహర్ రాజ్ కుమార్ కర్రె లక్ష్మణ్ రమా గిరిజన సమాఖ్య కార్యదర్శి మాలోత్ శంకర్ నాయక్ మొదలగు వారు అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు.




## మృతుల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం జడ్పీటిసి హరిబాబు



**గోవిందరావుపేట ప్రభాతవార్త:** మండలంలోని పలువురు మృతుల కుటుంబాలను జడ్పీటిసి తుమ్మల హరిబాబు శుక్రవారం పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ముందుగా మండల కేంద్రానికి చెందిన కాగితాల సుదర్శన్(65) ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి రూ.3వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం పసర గ్రామానికి చెందని కందికట్ల వెంకటయ్య(60) అనారోగ్యంతో బాధపడుతూ మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కటుంబానికి రూ.4వేలు ఆర్థిక సమాయం అందించారు. ఈ కార్యేక్రమాలలో కోఅప్షన్ సభ్యులు బాబర్, నాయకులు బొల్లం శివ, తుమ్మల శివ, కంచర్ల లక్ష్మణ్, మునిగల వెంకన్న, కిర్తి రవి, జన్ను కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు బీజేపీ మద్దతు

### -బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు మద్దినేని తేజరాజు



**గోవిందరావుపేట ప్రభాతవార్త:** గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు బీజేపీ పూర్తి మద్దతు ప్రకటిస్తుందని బీజేపీ మండల అధ్యక్షులు మద్దినేని తేజరాజు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె రెండవ రోజు తేజరాజు సమ్మెను ప్రారంభించి మద్దతు తెలిపి మాట్లాడారు. పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు తమ ప్రాణాలకు సైతం లెక్క చేయకుండా కరోనా వంటి సమయంలో కూడా ప్రజల ప్రాణాలను కాపాడారని అన్నారు. అటువంటి వారి సేవలను ప్రభుత్వం గుర్తించకపోవడం దురదృష్టకరమని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా పంచాయతీ కార్మికులను సన్మానించడం కాదు వారి దుర్భర జీవితాలను గుర్తించి రెగ్యులర్ చేయడంతోపాటు కనీస వేతన చట్టం పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ దేవేందర్‌రావు, జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగు రవీందర్‌రెడ్డి, అంతిరెడ్డి సత్యనారాయణరెడ్డి, మెరుగు సత్యనారాయణ, కొత్త సుధాకర్‌రెడ్డి, బర్ల సంజీవరెడ్డి, రవి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మోసగించిన వ్యక్తుల అరెస్టు

**కేసముద్రం, జూలై 7, ప్రభాతవార్త** విదేశాలలో ఉద్యోగాలిప్పిస్తామని నిరుద్యోగుల నుండి డబ్బులు వసూలు చేసి మోసగించిన వ్యక్తులను శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ కోగిల తిరుపతి తెలిపారు. వీరి చేతిలో మోసపోయిన మండలానికి చెందిన ఈగ శ్రీరామ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరిపినట్లు తెలిపారు. ఈ మేరకు ఇందులో నిందితులుగా ఉన్న హైదరాబాద్ మహవీర్‌నగర్ కాలనీకి చెందిన ఎండి ఫరూక్, రాజేంద్రనగర్ బద్వేల్‌కు చెందిన దాసరి రిచర్డ్‌లను శుక్రవారం అరెస్టు చేసి వారి నుండి రూ.3.80 లక్షలు రికవరీ చేసి వారిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. మరో నిందితురాలు ఫరారీలో ఉన్నట్లు తెలిపారు. విదేశాలలో ఉద్యోగాలిప్పిస్తామని నమ్మబలికే వారి పట్ల నిరుద్యోగ యువకులు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ కోరారు.

## భాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**హసన్‌పర్తి జూలై 7 ప్రభాతవార్త:**
గ్రేటర్ వరంగల్ 66వ డివిజన్ హసన్ పర్తి బాక్సింగ్ కోచ్ జెల్లీ సాంబ రాజు ఇటీవల అనారోగ్యంతో శస్త్ర చికిత్స చేయించుకోగా శుక్రవారం వారి గృహానికి వెళ్లి వారినీ పరామర్శించి, అనంతరం అదే గ్రామానికి చెందిన జక్క చిన్న కొమురయ్య, జెల్లీ రమేష్ పాపిశెట్టి పుష్ప వాణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాలను బి.ఆర్.ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట డివిజన్ ప్రెసిడెంట్ పాపిశెట్టి శ్రీధర్. పాక్స్ ఛైర్మన్ ఉదయ్ రెడ్డి, వైస్ ఎంపిపి రత్నాకర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు వీసం నరేందర్ రెడ్డి, చకిలం రాజేశ్వర రావు, సీనియర్ నాయకులు పిట్టల కుమారస్వామి, దికొండ బిక్షపతి, యూత్ అధ్యక్షులు వల్లాల శ్రీకాంత్, నాయకులు వీసం కర్ణాకర్ రెడ్డి, రాజీ రెడ్డి, బోద యుగెందర్, రాజేందర్, యూత్ నాయకులు సాయి చంద్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## వరంగల్ వార్త

## నరేంద్ర మోడీ సభాస్థలికి బండితో బొమ్మ

**భీమదేవరపల్లి జూలై 7 ప్రభాతవార్త:**
వరంగల్‌లో జరగబోయే మోడీ సభా స్థల వద్దకి మండల బిజెపి నాయకులు చేరుకుని శుక్రవారం రోజున మోడీ సభా ప్రాంగనాన్ని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ తో హుస్నాబాద్ నియోజకవర్గ బిజెపి అగ్ర నాయకులు బొమ్మ శ్రీరాం చక్రవర్తి సభ స్థలమును పరిశీలించారు. ఈ కార్యక్రమంకు బిజెపి నాయకులు హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ వేణుగోపాలరావు, అక్కు శ్రీనివాస్ ఎల్క తుర్తి బిజెపి పార్టీ మండల అధ్యక్షులు కుడి తాడు చిరంజీవి మండల ఉపాధ్యక్షులు చిదురాల వెంకటేష్, ఓబిసి మోర్చ అధ్యక్షులు వినయ్ వినయ్ భీమదేవరపల్లి నాయకులు మీసం మహేష్ సోముల బిక్షపతి స్వాతి దేవేందర్ రెడ్డి వెంకట్ పెరుగు మధు నాంపల్లి అశోక్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## జిల్లా పంచాయతీ అధికారికి వినతిపత్రం అందజేత

**ఎల్కతుర్తి జూలై 7 ప్రభాతవార్త:**
మండలంలోనీ పంచాయతీ సిబ్బంది గత రెండు నుండి పంచాయతీ సిబ్బంది వేతనాలు ఇతర డిమాండ్లుకోసం సమ్మెచేస్తున్న క్రమములో శుక్రవారం హన్మకొండ జిల్లా అధికారి వి.జగదీశ్వర్‌కు డిమాండ్ల నోట్‌ను జిల్లా జాక్ మండల నాయకులు అధ్వర్యంలో అందచేసారు. ఈ సందర్భంగా జాక్ రాష్ట్ర కోశాధికారి చాతల్ల సదానందం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తమపై చిన్న చూపు తగదని వెంటనే తమ డిమాండ్లను పరిష్కారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రవీందర్, సునీల్ జాక్ నాయకులు చాతల్ల సదానందం తదితరులు పాల్గొన్నారు.



## హిందూ ధర్మం కోసం ప్రాణాలు సైతం అర్పిస్తాం

**అక్రమ అరెస్టులతో ధర్మాన్ని కట్టడి చేయలేరు**
**ప్రతిపక్షాలను అరెస్ట్ చేయడం అధికారపార్టీ పిరికిపంద చర్య**
**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు**



**వరంగల్ జూలై 7 ప్రభాతవార్త:**
హిందూ ధర్మం పరిరక్షణ కోసం ప్రాణాలు సైతం అద్పించడానికి సిద్ధంగా కమలం సైన్యం ముందు ఉంటారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు అన్నారు. సోషల్ మీడియా యాక్టివిటీస్‌లో తోట గణేష్‌ను వేములవాడ పోలీసులు హిందూ ధర్మంపై పోస్టులు పెడుతున్నారన్న నేపంతో అక్రమంగా అరెస్టు చేసిన అనంతరం బెయిల్ మీద వచ్చిన వారి నివాసంలో కలిసి పరామార్శించారు. అనంతరం అయన మాట్లాడుతూ హిందూ ధర్మం కోసం నిరంతరం పోరాటం చేస్తున్న వారిని ఐడెంటి చేసి అక్రమంగా అరెస్టు చేయడం అధికార పార్టీ పిరికిపంద చర్య అన్నారు. ఇలాంటి అక్రమ అరేష్టులతో హిందువుల మనోభావాలను దెబ్బ తీయాలనీ చూడడం సరైన పద్దతి కాదని, దేశం కోసం నిరంతరం సైనికుల్లా ముందుండే కార్యకర్తలకు మేము ఎప్పటికీ అండగా ఉంటామని తెలియజేశారు. కెసిఆర్ బిజెపి పై కోపంతో హిందువులపై అక్రమ కేసులు పెట్టడం రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు తగిన బుద్ది చెడుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు కనుకుంట్ల రంజిత్, వరంగల్ జిల్లా సోషల్ మీడియా ఐటి సెల్ కన్వీనర్ ఆడెపు వెంకటేష్, జిల్లా ప్రచార కార్యదర్శి బైరి శ్యాంసుందర్, సీనియర్, సీనియర్ నాయకులు మాచర్ల దీన్ దయాల్ పాల్గొన్నారు.

## వీరాంజనేయస్వామి, కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయాల కమిటీ ప్రమాణస్వీకారం

**నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నరేందర్**
**ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన సీకేఎం కళాశాల కమిటీ సభ్యులు**

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
వరంగల్ ఓసిటిలోని వీరాంజనేయస్వామి, కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయం నూతన కమిటీ ప్రమాణస్వీకార మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ మహోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తదనంతరం దేవాలయ ఆవరణంలో ప్రమాణస్వీకార మహోత్సవంలో పాల్గొని నూతన పాలక మండలితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ ప్రమాణ స్వీకారంలో ఆలయ ఛైర్మన్‌గా కంచ సంపత్, డైరెక్టర్లుగా ఆవుల రమేష్, గట్టిపాక అమరావతి సుధాకర్, పద్మ గంగాధర్, నర్సింగోజు నర్సింగచారి ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారందరికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో ఈ 8 సంవత్సరాలలో వరంగల్ తూర్పు నియోజకవర్గం బ్రహ్మాండంగా అభివృద్ధి చెందిందని అత్యంత విలువైన స్థలంలో ఈ ఆంజనేయస్వామి దేవాలయం ఉందని దేవాలయ ఎదురుగానే కలెక్టరేట్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అలాగే అంజనేయస్వామి దేవాలయ అభివృద్ధికి తాను ఎల్లవేళలా సహకరిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం ఓసిటీలో ఎమ్మెల్యే నూతన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ మొటమొదటగా సీకేఎం కళాశాల ప్రభుత్వ పరం చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన కేసీఆర్‌కు పాదాభివందనాలు చేస్తున్నానని అలాగే మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతిరాథోడ్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, సికెయం కళాశాల పూర్వ విద్యార్థి ఎమ్మెల్సీ మధుసూధనచారి, డిప్యూటీ స్పీకర్ శాసనమండలి వైస్ ఛైర్మన్ బండ ప్రకాష్, ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్, అందరు నన్ను ముందు ఉంచి నాకు పూర్తి సహాయ సహకారాలు అందించి కళాశాల ప్రభుత్వం పరం అయింది. అంటే నిజంగా కూడా ముఖ్యమంత్రి ఆశీర్వాదంతోనే మీరందరు సహకారంతోటి ఈ కళాశాలను ప్రభుత్వ పరం చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కళాశాల ఆనాడు చందాకాంతయ్య, వారి కుమారుడు విజయ్‌కుమార్, ఈరుసాని పోతంరెడ్డిలు బీసం వేస్తే వారి కుమారుడైనటువంటి రామ్‌రెడ్డి ఆనాడు ఉన్నటువంటి టిఎస్‌మూర్తి అదేవిధంగా భూపతి కృష్ణమూర్తి వీళ్లందరు ప్రముఖులు ఆ కళాశాలను కాపాడడం జరిగిందని ఆనాటి ప్రిన్సిపాల్ అయినటువంటి ప్రొఫెసర్ జయశంకర్, వరవరరావు, ప్రిన్సిపాల్‌గా ఎంతో మంది ప్రముఖులు, మహనీయులు విద్యను అభ్యసించి ప్రజలందరు కూడా ఎన్నో రకాలైనటువంటి వసతులను ఏర్పాటు చేసి సోషల్ రెస్పెక్ట్ ఒక సోషల్ రెస్పాన్సిబిలిటీ తోటి వారు ఆ రోజు సేవ చేసినటువంటి మహనీయులు ఉన్నటువంటి ఆ కళాశాలను ఈ రోజు నేను శాసన సభ్యునిగా ఉండి ప్రభుత్వ పరానికి కృషి చేయడానికి అవకాశం దక్కడం నాకు సంతోషంగా ఉందని ఆ అవకాశం కల్పించిన కేసిఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అతిత్వరలో పూర్వ విద్యార్థులను పూర్వ ప్రొఫేసర్ దీనికి సహకరించినటువంటి ప్రతి ఒక్కరిని ఒక వేదిక మీద తీసుకొచ్చి సీకేఎం కళాశాల తరుపున కృతజ్ఞత సభ ఏర్పాటు చేయబోతున్నామని కూడా మీ అందరికి చెప్పడం జరుగుతుంది. ఇది మాత్రమే కాదు పక్కనే ఉన్నటువంటి నెహ్రూ మెమోరియల్ పాఠశాను ప్రణాళిక సంఘం బోర్డ్ వైస్ ఛైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్ మిత్రుల సహకారంతో ప్రభుత్వ పరం చేబుతున్నాము. సీకేం కళాశాల నెహ్రూ మెమోరియల్ పాఠశాల రెండు సంయుక్తంగా ఒక వేదిక మీద చేసి కేజీ టూ పీజీ వరంగల్ మండల్‌లో చేయబోతున్నామని ఇది ముఖ్యమంత్రి ఆలోచన గతంలో కూడా శంభునిపేటలో కూడా కేజీ టూ పీజీ ఉన్నది నాలుగు ఎకరాల్లో ఏర్పాటు చేయబోతున్నాం. అనేది కార్యచరణ స్టార్ట్ అయింది. నేడు వరంగల్లో 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మిస్తున్నాము. వరంగల్‌ను ఒక హెల్త్ సిటీగా ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో జిల్లా హెడ్ క్వార్టర్ చేసుకోవడం కలెక్టర్ ఆఫీస్ శంకుస్థాపన చేసుకోవడం ఇవన్నీ కూడా ఒక గొప్ప పరిణామంగా నియోజకవర్గాన్ని ముందుకు తీసుకుపోతున్నామని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ చేసిన కృషిని కొనియాడుతూ స్వీట్లు తినిపించి ఎమ్మెల్యే నరేందర్‌ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, సీకేఎం కళాశాల ప్రిన్సిపాల్ కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.





## వాకర్స్ సభ్యులను మోడీ సభకు ఆహ్వానించిన కుసుమ సతీష్ బాబు

**మోడీ సభను విజయవంతం చేయాలనీ విజ్ఞప్తి**
**ప్రతి ఒక్కరూ కార్యోన్ముకులై సభకు కదలి రావాలి**



**వరంగల్ జూలై 7 ప్రభాతవార్త:**
నేడు ఉమ్మడి వరంగల్ నగరంలో జరగనున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయాలని వరంగల్ తూర్పులోని వాకర్స్ అసోసియేషన్ సభ్యులను వరంగల్ తూర్పు నియోజకవర్గ కాంటెస్టెడ్ అభ్యర్థి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు కలిసి ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత నాలుగు దశబ్దలుగా ఓ దేశ ప్రధాని వరంగల్ జిల్లాకు రావడం గమనించదగ్గ విషయం అని అన్నారు. అందులో భాగంగా కిలా వరంగల్ పడమరకోట, ఓసిటీ గ్రౌండ్, పోచమ్మ మైదాన్, ఉర్సు గట్ట మైదానాలకు వెళ్లి వాకర్స్ ను కలిసి మోడీ సభకు రావాలని కోరారు. నరేంద్ర మోడీ రాకతో వరంగల్ జిల్లా ప్రపంచ దేశాలకు పరిచయం కానుందని జిల్లా ప్రజలు మేధావులు సామాజిక వేత్తలు యువతీ యువకులు స్వచ్ఛందంగా కదలి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తూర్పు కోట పడమర కోట డివిజన్ అధ్యక్షులు ఏల్లబోయిన చంద్రమోహన్, గోల్ల రాజకుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్, సోషల్ ఐటీ కన్వీనర్ ఆడెపు వెంకటేష్, నాయకులు బైరి మురళీకృష్ణ, మార్టిన్ లూథర్, పుప్పాల శ్రీనివాస్, మాచర్ల చిన్నారావు, దీన్ దయాల్, డివిజన్ నాయకులు ఇనుముల రాజు, కాండ్రాతి శ్రీను, ఆకుతోట కిరణ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# పట్టుదలతో చదివి లక్ష్యాలను చేరుకోవాలి

**- ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య**



**స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 7 ప్రభాతవార్త :** ప్రతీ విద్యార్థి పట్టుదలతో చదివి అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. శుక్రవారం స్టేషన్‌ఘన్‌పూర్ మండలం శివునిపల్లి గ్రామంలో బాలుర ప్రభుత్వ పాఠశాలలో పూర్వ విద్యార్థుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల పీఈసెట్, ఐఐటీలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన పూర్వ విద్యార్థులకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ఎమ్మెల్యే రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముందుగా పీఈసెట్-2023లో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించిన గుర్రం దేవను అదేవిధంగా ఐఐటీ-2022లో 333ర్యాంకు సాధించిన మాలోతు సురేష్‌ను వారి తల్లిదండ్రులను శాలువాతో సన్మానించి ఒక్కొక్కరికి రూ.5వేలు నగదు అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పర్చుకుని ఆ లక్ష్యసాధనకోసం నిరంతర కృషి, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో కష్టపడి చదివితే జీవితంలో మనం అనుకున్నది సాధించవచ్చని అందుకు ప్రత్యక్ష ఉదాహరణ ఈ విద్యార్థులు అన్నారు. ప్రతి ఒక్కరు కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాలను చేరుకుని చదువుకున్న పాఠశాలలకు చదువు చెప్పిన గురువులకు, తమ తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకరావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్, ఎంపీటీసీ గుర్రం రాజు, ప్రధానోపాధ్యాయుడు ప్రవీణ్‌కుమార్, అసోసియేషన్ బాధ్యులు జొన్నల రాజేశ్వర్, ఖాజామోహినుద్దీన్, ఎండి.దస్తగిరి, నాగబండి రామనర్సయ్య, యంజాల ప్రభాకర్, పాలకుర్తి సోమశేఖర్, ఉపాధ్యాయుడు దాసు తదితరులు పాల్గొన్నారు.

## పోస్టాఫీసు పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



**జఫర్‌గడ్, జూలై 7 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన చిన్న మొత్తాల పొదుపు పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ సూపరింటెండెంట్ నరసింహస్వామి అన్నారు. శుక్రవారం చక్రవాడ మండలకేంద్రంలోని తపాలాశాఖ కార్యాలయంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వం తపాలాశాఖ ఆధ్వర్యంలో మహిళా సమ్మగసమ్మాన్ సేవింగ్ పథకం అందుబాటులోకి వచినదందని దీన్ని మహిళలు సద్వినియోగపర్చుకోవాలని కోరారు. ఈ పథకంలో పొదుపు చేసుకునే మహిళలు మార్చి 2025వరకు పొదుపు చేసుకోవచ్చని ప్రతి సంవత్సరం 7.5వడ్డీ వస్తుందని తెలిపారు. అంతేగాకుండా గ్రూప్ యాక్సిడెంట్ గార్డ్ పాలసీని అందుబాటులోకి వచ్చిందని 399తో బీమా చేసుకుంటే ప్రమాదం జరిగితే వారికి పదిలక్షల వరకు బీమా వస్తుందన్నారు. ఇందులో ఇంకా ఎన్నో బెనిఫిట్స్ ఉన్నాయని, కావాల్సిన సమాచారం కొరకు తపాల శాక అధికారిని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ పోస్టుమాస్టర్ విజయ్, బ్రాంచ్ పోస్టుమాస్టర్ అంకూస్, పవన్‌సాయి, రోహిత్, ప్రత్యూష, బాలు, లక్ష్మణ్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కలమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



**చిల్పూర్, జూలై 7 ప్రభాతవార్త :** మండలంలోని రాజవరం గ్రామంలో మాజీ సర్పంచ్ అంగడి కలమ్మ మరణించగా ఆమె పార్థీవదేహాన్ని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ మారుపెల్లి తిరుమల, కృష్ణ మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ మారుపెల్లి లలితదేవి, శ్యామ్‌సుందర్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు పోలాపెల్లి రంజిత్‌రెడ్డి, ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

**కొడకండ్ల, జూలై 7 ప్రభాతవార్త :** మండలంలని పాకాల గ్రామానికిచెందిన బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటీసీ బాకి ప్రేమ్‌కుమార్ తండ్రి వెంకయ్య గురువారం రాత్రి మరణించగా ఆయన భౌతికకాయాన్ని మంత్రి దయాకర్‌రావు సతీమణి ఉషాదయాకర్‌రావు శుక్రవారం సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి సంతాపం వ్యక్తంచేశారు. అదేవిధంగా అదే గ్రామానికిచెందిన మాధారపు పెద్దఎల్లమ్మ, ఉప్పుగల్లు వెంకన్న మృతిచెందగా వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు సిందెరామోజీ, ఎంపీపీ ధరావత్ జ్యోతి, జడ్పీటీసీ కేలోతు సత్తెమ్మ, స్థానిక సర్పంచ్ జాజుల శ్రీలేక, మండల యూత్ అధ్యక్షుడు దేశగాని సతీష్, ఉపసర్పంచ్ వల్లపు రెడ్డి సుధీర్‌రెడ్డి, ప్రవీన్, డి.తుకారాం, లింగయ్య, నరేష్, దేవేందర్, రాములు తదితరులు పాల్గొన్నారు.



## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని రాస్తారోకో




**జఫర్‌గడ్, జూలై 7 ప్రభాతవార్త :** విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు జఫర్‌గడ్ మండల చౌరస్తాలో శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు యాకన్న మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న పాఠ్యపుస్తకాలను తక్షణమే పంపిణీ చేయాలని విద్యార్థులకు రెండుజతల యూనిఫాం అందించాలని ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీచేయాలని అదేవిధంగా మధ్యాహ్న భోజనానికి అధిక నిధులు కేటాయించాలని అన్ని ప్రభుత్వ బడులను మన ఊరు మనబడి పథకం కింద పాఠశాల అభివృద్ధి చేయాలని, పెరిగిన ధరలకు అనుకూలంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో తాగునీరు, బాత్‌రూంల సమస్యలు పరిష్కరించాలని రాస్తారోకో చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌చేశారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు తరుణ్‌నాయక్, మండల కార్యదర్శి అర్జున్, శేఖర్‌నాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లాకేంద్రంలో ట్రైబల్ యూనివర్శిటీ ఏర్పాటుచేయాలి



**కొడకండ్ల, జూలై 7 ప్రభాతవార్త :** నేడు వరంగల్ జిల్లాకేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ విజయసంకల్పన సభకు వస్తున్నందున ఇచ్చిన హామీ ప్రకారం ములుగు జిల్లా కేంద్రంలోట్రైబల్ యూనివర్శిటీని వెంటనే ప్రకటించి ప్రారంభించాలని జైభారత్ ఎస్టీ పోరాట వేదిక రాష్ట్ర అధ్యక్షుడు భూక్యశ్రీను నాయక్ శుక్రవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్టీల రిజర్వేషన్ పదిశాతానికి పెంచాలని, తొమ్మిదవ షెడ్యూల్‌లో చర్చి చట్టబద్ధత కల్పించాలని ఏజెన్సీ ప్రాంతంలో అమలవుతున్న జీవో నంబర్ 3ను తక్షణమే రద్దుచేసి అక్కడ ఉంటున్న ఏజెన్సీ వారికి వందశాతం రిజర్వేషన్లు అమలు చేయాలని తక్షణమే కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని ఆయన అన్నారు. ములుగు జిల్లాలోట్రైబల్ యూనివర్శిటీ గురించి భూమి సర్వే చేసి ఐదుసంవత్సరాలు కావస్తున్నా కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు ప్రకటించకపోవడం గిరిజనులపై ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుందని అన్నారు. ప్రధాని జిల్లాలో అభివృద్ధి పనుల శంకుస్థాపనకు, విజయసంకల్పన సభలో ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో ధరావత్ యాకూబ్, గోసంగి శ్రీనివాస్, శ్రీనునాయక్, మాలోతు శంకర్‌నాయక్, సోమన్ననాయక్, సోమ్లానాయక్ పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అమ్మచారిటబుల్ ట్రస్టు చేయూత



**పాలకుర్తి, జూలై 7 ప్రభాతవార్త :** మండలకేంద్రానికి చెందిన మామిండ్ల మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో బాధిత నిరుపేద కుటుంబానికి అమ్మచారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో బియ్యం, నిత్యావసర సరుకులను శుక్రవారం అందచేశారు. ఈసందర్భంగా ట్రస్టు ప్రతినిధులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి తిరునగరి రాధ సహకారంతో బియ్యం, నెలకు సరిపడా నిత్యావసర సరుకులను అందచేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి జీడి హరీష్, దాసరి మధు, మామిండ్ల శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## సమానత్వాన్ని సాధించడమే ఎమ్మార్పీఎస్ ఆశయం



**రఘునాథపల్లి, జూలై 7 ప్రభాతవార్త :** సమాజంలో నెలకొని ఉన్న సామాజిక ఆర్థిక, రాజకీయ అసమానతలను నిర్మూలించి సమానత్వాన్ని సాధించడమే ఎమ్మార్పీఎస్ ఆశయమని, సామాజిక మానవతా ఉద్యమాలతో తెలుగు నేలను పునీతం చేసి ప్రజాహితమే తన ప్రయాణంగా సామాజిక న్యాయం కోసం సుదీర్ఘకాలంగా దేశావ్యాప్తంగా కొనసాగుతున్న చరిత్ర కలిగిన ఉద్యమం దండోర అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండలకేంద్రంలో ఎంఎస్‌పీ జిల్లానాయకులు మచ్చ అబ్బయ్య అధ్యక్షతన జరిగిన ఆవిర్భావ వేడుకల్లో ఉపేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 75ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో సుదీర్ఘంగా నడుస్తున్న అతిపెద్ద ఏకైక సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ మాత్రమేనని అన్నారు. కార్యక్రమంలో వెల్ది సర్పంచ్ కొయ్యడ మల్లేశ్, ఎంఎస్‌పీ జిల్లానాయకులు కొడిదేటి కుమార్, వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి కుమార్, ఎంఎస్‌పీ జిల్లా నాయకులు మచ్చ అబ్బయ్య, రంగు శ్రీనివాస్, జీడి రమేష్, నర్సింగరావు, దేవస్వామి, క్రాంతి, రాజు పాల్గొన్నారు.

## గల్ఫ్ బాధిత కుటుంబానికి పరామర్శ

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం కట్టలింగంపేట గ్రామానికి చెందిన ఆది మల్లయ్య గల్ఫ్ దేశమైన దుబాయ్‌లో పదిరోజుల క్రితం గుండెపోటుతో మరణించగా బాధిత కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. మనోహర్‌రెడ్డి వెంట మూడపల్లి సర్పంచ్ చిలుక అంజిబాబు, మాజీ సర్పంచ్ గంద్ర లక్ష్మణ్‌రావు, నాయకులు ఏనుగుల పర్శరాములు, ముద్దాల తిరుపతి, బురక పర్శరాం, తొత్తల రమేష్, కట్ల రాకేష్, ఆవారి లక్ష్మీరాజం, దేశవేని శ్రీనివాస్, పల్లికొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు కొనసాగిన గ్రామపంచాయతీ కార్మికుల నిరాహార దీక్షలు



చందుర్తి, ప్రభాతవార్త :
తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చందుర్తి మండల కేంద్రంలో చందుర్తి, రుద్రంగి మండలాల గ్రామపంచాయతీ కార్మికులు గురువారం చేపట్టిన నిరాహార దీక్ష శుక్రవారం రెండవ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు మల్యాల నర్సయ్య మాట్లాడుతూ గతంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు నెలకు 19 వేలు వేతనం ఇవ్వాలని, మృతిచెందిన కార్మికులకు పది లక్షల ప్రమాద భీమా ఇవ్వాలని, అర్హత కలిగిన కారోబార్లను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలన్నారు. లేనిచో ఆందోళనను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చందుర్తి మండల బాధ్యులు గంధం ప్రదీప్, మామిండ్ల నరేష్, వాసం కిరణ్ కుమార్, కొమ్ము వరుణ్, రుద్రంగి మండల బాధ్యులు కాదాసు లక్ష్మీనర్సయ్య, పోతు రాజేశం, ఎనగందుల రాజయ్యతో పాటు పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు. కార్మికులకు జిల్లా నాయకులు తిరుపతి సంఘీభావం ప్రకటించారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జడ్పీ చైర్‌పర్సన్

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం కట్టలింగంపేట గ్రామానికి చెందిన ఆది మల్లయ్య అనారోగ్యంతో దుబాయిలో ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబాన్ని మాజీ జడ్పీ చైర్‌పర్సన్, రాష్ట్ర బిజెపి నాయకురాలు తుల ఉమ శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాన్ని ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, బిజెపి నాయకులు సుధాకర్, సతీష్, అంజి, మధు యాదవ్, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక మాధ్యమాల్లో అసత్యపు, అబద్ధ ప్రచారం చేసిన వ్యక్తి అరెస్ట్

వేములవాడ, ప్రభాతవార్త :
ఇతరుల మనోభావాలను దెబ్బతీసేలా సామాజిక మాధ్యమాల్లో అసత్యపు, అబద్ధపు ప్రచారాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి అన్నారు. వరంగల్ జిల్లాకు చెందిన తోట గణేష్ అనే వ్యక్తి ఇతరుల మనోభావాలను రెచ్చగొట్టే విధంగా సామాజిక మాధ్యమాల్లో అబద్ధపు పోస్టు పెట్టినందున అట్టి వ్యక్తిపై వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ తెలిపారు. ఇతరుల మనోభావాలు దెబ్బతీసేలా వీడియోలు, ఫోటోలు, మెసేజ్‌లు, వాట్సాప్ గ్రూపుల్లో పోస్టు చేసిన వ్యక్తుల మీద గ్రూప్ అడ్మిన్ల మీద కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## పంచాయితీ కార్మికులకు ఉద్యోగభద్రత కల్పించాలి



గార్ల, జులై 7 ప్రభాతవార్త:
పారిశుద్ధ్య పనులు చేస్తూ అరకొరజీతాలతో కుటుంబాలను నెట్టుకరాలేక అనేక అవస్థలు అనుభవిస్తున్న గ్రామపంచాయితీ కార్మికులకు ఉద్యోగభద్రత కల్పించి ఆదుకోవాలని సిఐటియు మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంచాయితీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతు జెఏసి రాష్ట్రవ్యాపిత పిలుపులో భాగంగా స్థానిక ఎంపిడిఒ కార్యాలయం ఆవరణంలో తెలంగాణ గ్రామపంచాయితీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన దీక్ష శుక్రవారం రెండవ రోజుకు చేరుకుంది. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు గ్రామాల పారిశుద్ధ్యం కోసం నిరంతరం కార్మికులు ఎంతో శ్రమిస్తున్నా జీతాలు పెంచడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. పనిభారాన్ని తగ్గించి కనీసవేతనాన్ని అమలు చేయాలని, అర్హులైన వారిని పంచాయితీ కార్యదర్శులుగా నియమించాలని కోరారు. న్యూడెమక్రసి మండల కార్యదర్శి సక్రు, సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, శ్రీను, లోకేష్,లు దీక్షశిభిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. భద్రు, రమేష్, కిషన్, కార్మికులు భావ్‌సింగ్, శ్రీను, తదితరులు దీక్షకార్యక్రమంలో ఉన్నారు.

## అర్హులైన పోడు సాగుదారులందరికి పట్టాలివ్వాలి

గార్ల, జులై 7 ప్రభాతవార్త:
పోడుపట్టాలు పంపిణీలో అవకతవకలు జరిగినవని ఆరోపిస్తు విచారణ చేపట్టి అర్హులైన పోడు సాగుదారులందరికి పట్టాలు ఇవ్వాలని పోడు సాగుదారులు డిమాండ్ చేశారు. శేరిపురం పంచాయితీలో అనర్హులకు పట్టాలు అందించి అర్హులైన వారిని విస్మరించారని ఆరోపిస్తు పోడుసాగుదారులు శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈసందర్బంగా సాగుదారులు మాట్లాడుతు బిఆర్ఎస్ నాయకులు, అధికారులు కుమ్మక్కై ముడుపులు సమర్పించుకున్న వారికే పట్టాలు పంపిణి చేశారని ఆరోపించారు. ఎన్నో యేండ్లతరబడి పోడుసాగుచేసుకుంటున్న వారికి ఇవ్వకుండా అధికార పార్టి అనుచరులకు, ముడుపులు చెల్లించిన వారితో పాటు 20, 18గుంటలు ఉన్న వారికి 4, 5ఎకరాల భూములకు పట్టాలు ఇచ్చారని ఆరోపిస్తు ఆవేదన వ్యక్తం చేశారు. పట్టాల జారిలో జరిగిన అవకతవకలపై తక్షణం సమగ్ర విచారణ చేపట్టి అర్హులైన వారికి పట్టాలు అందించాలని కోరారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. సిపిఎం, న్యూడెమక్రసి, సిపిఐ పార్టిల మండల కార్యదర్శులు కందునూరి శ్రీనివాస్, సక్రు, జంపాల వెంకన్న, లోకేష్, తదితరులు మద్దతు పలికి పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో వార్డుదసభ్యులు బిచ్చు, శేరిపురం, దుబ్బతండా పోడుసాగుదారులు రాజయ్య, రాజారత్నం, నరసింహరావు, ఎర్రయ్య, చంద్రకళ, సునిత, వెంకటమ్మ, వీరమ్మ, రాంబాయి, తదితరులున్నారు.



## మసీదు కమిటి అధ్యక్షులుగా షఫియుద్దిన్



గార్ల, జులై 7 ప్రభాతవార్త:
స్థానిక జమా మసీదు కమిటి అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన మహ్మద్ షఫియుద్దిన్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. శుక్రవారం ముస్లీంలు స్థానిక మసీదులో ప్రార్ధనలు ముగించుకొని అనంతరం సమావేశమై మసీదు అభివృద్దిపై చర్చించి తదుపరి కమిటి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినట్లు కమిటి తెలిపారు. అద్యక్షులుతో పాటు ఉపాద్యక్షులుగా మహ్మద్ రహీం, ప్రదానకార్యదర్శిగా షేక్ బుడాన్, సహాయ కార్యదర్శిగా షేక్ మునీర్, కోశాధికారిగా షేక్ మౌలానా, వీరితో పాటు కార్యవర్గసభ్యులుగా మహ్మద్ హైమద్, షేక్ మౌలానా, మహ్మద్ సత్తార్, మహ్మద్ జిలానీ, మహ్మద్ జబ్బార్, షేక్ యాకూబ్‌జానీ, షేక్ మన్సూర్‌అలీ, షేక్ యాకూబ్‌పాష, మహ్మద్ జుల్ఫేకర్ అలీ, మహ్మద్ బాజీ,లను ఎనుకోవడం జరిగింది. మసీదు, ముస్లీంల సమస్యలు, అభివృద్ది కోసం కృషి చేస్తానని నూతన అద్యక్షులు షఫీయుద్దిన్ అన్నారు. నామీద నమ్మకం ఉంచి కమిటి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎంపికచేసిన మతపెద్దలకు, సహకరించినదరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## మధ్యాహ్న భోజనపథకాన్ని అమలు చేయాలి



గార్ల, జులై 7 ప్రభాతవార్త:
రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనపథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేయాలని పిడిఎస్‌యు మండల ప్రదానకార్యదర్శి మునగాల మహేష్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మద్దివంచ గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతు విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని, సుదూరప్రాంతాల నుండి జూనియర్ కళాశాలలకు వస్తు సమయానికి భోజనం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటికి అమలు చేయక ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆరోపించారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రియాంబర్స్‌మెంటులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొనిఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించి విద్యారంగం అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు సాయి, పృధ్విరాజ్, విశాల్, పవన్, తదితరులున్నారు.



# రాములు కాదు... రావణుడు...

**- కీచకుడు...వీడు.. నయవంచకుడు...**

**- విద్యార్థినులతో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న వార్డెన్ భర్త...**

**- బాలికల వసతి గృహంలో పురుషులకు నో ఎంట్రీ... కానీ వీడికి ఎంట్రీ ఎలా ఉంది...**

**- రెగ్యులర్ పోస్టు పీఎంహెచ్ బాలుర హాస్టల్‌లో... కానీ డిప్యుటేషన్‌పై బాలికల హాస్టల్ వార్డెన్‌గా...**

**- జిల్లా మొత్తం సొంతగూటికి చేరినా... డిప్యుటేషన్ వదలని వార్డెన్**

**- భర్త అరాచకాలకు భార్య ప్రోత్సాహం**

**- జీతం ఓ చోట.. పని ఇంకో చోట...**

**- పదేళ్లుగా డిప్యుటేషన్‌లో ఉన్నా పట్టించుకోని ఏటీడబ్ల్యూవో**

**- ఈ విషయాలు బయటికి రాకుండా రూ.6 లక్షలు డీల్.?**

**- ఎక్కడ పనిచేసినా విద్యార్థినులకు ఆమె భర్త వేధింపులు తప్పడం లేదు**

**- హాస్టల్ పక్కనే అతని ఆశ్రమ పాఠశాల**

**- విచారణ అధికారుల నివేదికలోనైనా గుట్టురట్టయ్యేనా.?**

*పాల్వంచ, జూలై 7 - ప్రభాతవార్త:*

"గురు బ్రహ్మ.. గురు విష్ణు... గురుదేవో మహేశ్వరహా... గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురువే నమహః... ఈ శ్లోకం అందరికీ తెలుసు... గురువు అనే పదానికి అంత విలువ ఉంది... కానీ వీడు గురువు వేషంలో ఉన్న రావణుడు... కీచకుడు... నయవంఛకుడు... ఉన్నత చదువులు చదివిన కామాంధుడు... సంస్కారహీనుడు... కామంతో కళ్లు మూసుకుపోయిన కసాయివాడు... నీఛుడు.. నికృష్టుడు... తన కామదాహం తీర్చుకోవడానికి భార్యతో కలిసి విద్యార్థినులను వేదిస్తున్న బేవకూఫ్ వీడు... పేరు ఆ శ్రీరామచంద్రుడి పేరు పెట్టుకొని చేసేదంత రావణ చాష్టలు... అందరూ తన బిడ్డల వయస్సు ఉన్న ఆడపిల్లలతో అసభ్యంగా ప్రవర్తిస్తున్న చెండాలుడు... అసలు ఇలాంటి వీధి కుక్కలు కనపడితే తరిమితరిమి కొట్టి చంపాలి... కుక్కలైనా సరే తన యజమాని పెట్టే ముద్దకు విశ్వాసంతో పనిచేస్తుంది... కానీ ఈ చిత్తకార్తె కుక్క మాత్రం సర్కార్ కొలువులో ఉండి... పిల్లలకు విద్యాబుద్ధులు చెప్పాల్సిన వాడు... నీఛ నికృష్ట చేష్టలకు పాల్పడుతూ యావత్ ఉపాధ్యాయ లోకం సిగ్గుతో తలవంచుకొని ఉండే పరిస్థితిని కల్పిస్తున్నాడు... సొసైటీలో పెద్ద మనిషిలా తిరిగే వీడు చేసేదంత చీకటి వ్యవహారమే. పాపం తల్లిదండ్రులకు ఆర్థిక స్థోమత లేక... తమ గ్రామాలకు పాఠశాలలు దూరంగా ఉండటం... గ్రామీణ ప్రాంతాల్లో పిల్లల పోషణ కష్టంగా ఉండి బడికి పంపకుండా పనికి తీసుకెళ్లే తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు బాగుపడుతుందని అనుకొని వసతి గృహాల్లో చేర్పిస్తే... ఇలాంటి కీచకుడి వల్ల ఆడపిల్లలను హాస్టళ్లకు పంపాలంటేనే భయాందోళన చెందే పరిస్థితులు దాపురిస్తున్నాయి... ఉపాధ్యాయులకు ఏదైనా ఒక చిన్న సమస్య వస్తే కదిలివచ్చే సంఘాలు... ఇలాంటి కీచక ఉపాధ్యాయుడి గురించి తెలిసినా ఎందుకు నిలదీయడం లేదు... ఇలాంటి వాడికి శిక్షపడేలా ఎందుకు చేయడం లేదంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు..."

పాల్వంచ గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న సదరు దుర్మార్గుడు... తన పాఠశాలకు ఆనుకొని ఉన్న బాలికల వసతి గృహంలో ఉండే తన భార్య వార్డెన్ చొరవతో తరచూ హాస్టల్‌కు వెళ్లేవాడు. అయినా బాలికల వసతి గృహంలో పురుషులకు ఎలాంటి అనుమతి ఉండదు. అసలు తమ పిల్లలను చూడటానికి తల్లిదండ్రులు వస్తే తల్లులను అనుమతించి తండ్రులను గేట్ బయటే ఉంచే వారు. కానీ ఏకంగా వీడు హాస్టల్‌లోనే మకాం వేసి ఆడపిల్లలను వేదిస్తున్నాడంటూ వీడికి ఎంత సపోర్టు ఉండాలి. అయినా విద్యార్థినులను సరిగా చూసుకోవాల్సిన హాస్టల్ వార్డెన్ ఏం చేస్తున్నారు. తన భర్త ఏం చేసినా పర్వాలేదులే.. హాస్టల్‌లో ఉండే పిల్లల గురించి ఎక్కువగా ఎవరు పట్టించుకుంటారు.. నా భర్తే కదా.. తన సుఖం... సంతృప్తి కోసం నేను సపోర్టు చేయకపోతే ఇంకెవరు సపోర్టు చేస్తారని అనుకుందో ఏమో ఆ మహా ఇల్లాలు కానీ... ఏకంగా తమ బిడ్డల వయస్సు ఉండే పిల్లలను వేదిస్తున్నా చూస్తు ఊరుకుంటోంది... భర్తను అదుపులో ఉంచాల్సిన భార్య... భర్త ఏం చేసినా నోరుమూసుకొని ఉంటున్నారంటే వీళ్ల బందానికి ఏం పేరు పెట్టాలో కూడా అర్థం కావడం లేదంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. చాలా మంది ఇది కలియుగం అని ఎందుకంటారో వీళ్ల జంటను చూస్తేనే అర్థమవుతుందని చెప్పకనే చెప్తున్నారు. ఎంత మహాఇల్లాలు అయినా సరే తన భర్త చెడు మార్గంలో పయనిస్తుంటే మంచి మార్గంలో పెట్టాల్సింది పోయి భర్తతో పాటు ఆమె కూడా ఈ పాపంలో పాలుపంచుకుంటున్నారంటే వీరిద్దరు ఎంతకు తెగించారో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఆమె పనిచేయాల్సింది మాత్రం పాల్వంచలోని బాలుర పోస్టు మెట్రిక్ హాస్టల్‌లో... కానీ ఆమె మాత్రం పదేళ్లుగా బాలికల వసతి గృహంలో ఇంచార్జి వార్డెన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. డిప్యుటేషన్‌పై వచ్చిన వారంతా ఇటీవల జిల్లాలోని తమతమ స్థానాల్లో విధులు నిర్వహిస్తుంటే ఈ మేడం గారికి మాత్రం ఎవరు వెనక్కి పంపించలేకపోయారు. అంతా చూసుకోవాల్సిన ఏటీడీవో సార్... మరీ ఏం చేస్తున్నాడో... అసలు ఆయనకు సోయి ఉందో లేదో అంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. డబ్బులు తీసుకునేది మాత్రం పీఎంహెచ్‌లో... విధులు మాత్రం వసతి గృహంలో... అయితే తన భర్త అండదండలతోనే ఆమెకు ఆ పోస్టు నుంచి తొలగించడం లేదంటూ పలు ఆరోపణలు వస్తున్నాయి...

**- కీచకుడు...వీడు.. నయవంచకుడు...**

ఏమయ్యా... నీకు సిగ్గు సెరం ఉందా... అసలు నువ్వు టీచర్‌వేనా... నీ బుద్ధి ఇలా వక్రంగా ఉంటే పిల్లలకు నువ్వు ఎలాంటి విద్యాబుద్ధులు నేర్పిస్తావయ్యా... అసలు నువ్వు మనిషివేనా... నీకు జల్సాలు చేయడానికి... ఒక మంచి హోదా ఉండటానికి ప్రభుత్వ కొలువునా... తన కామం తీర్చుకోవడానికి అభం శుభం తెలియని బాలికలా... వీడు మనిషి పుట్టుక పుట్టాడే కానీ... కీచకడు... రాక్షసుడు... ఇలాంటి వారికి అసలు పరువే ఉండదు. వీడి కడుపున పుట్టిన వారితో వేరేవారు ఎవరైనా ఇలా చేస్తే ఊరుకుంటాడా... అసలు ఇతరుల పిల్లలతో ఇలా నీచమైన పనులు చేసే బదులు... తన కడుపున పుట్టిన బిడ్డలతోనే తన కామం తీర్చుకోవచ్చుగా అంటూ అతని గురించి తెలిసిన వారు ఆరోపిస్తున్నారు. తన కడుపున పుట్టిన వారే పిల్లలు... ఇతరులుకంటే పిల్లలు కారా... తనకంట్లో ఎవరు మంచిగా కనిపిస్తే వారిని వదలడు. అసలు మనోడి రాసలీలలు అన్నీ ఇన్నీ కావు... కొత్తగూడెం బూడిదగడ్డలో పనిచేసిన సమయంలో కూడా తన భర్త అరాచకం ఇలా ఉండేది. ఇల్లెందు క్రాస్‌రోడ్‌లోకూడా ఓ అమ్మాయితో తిరుగుతూ దొరికిపోయాడు. పాల్వంచ బొజ్జాయిగూడెం హాస్టల్ సమీపంలో చెట్ల పొదల్లో రాసలీలలు చేస్తూ అందరి కంట పడ్డాడు. ఉల్వనూరులో కూడా మనోడు మంచి రసికుడే... ఇప్పుడు పాల్వంచలో... ఇలా అన్నిచోట్ల తన కీచక బుద్ధిని చూపిస్తున్నాడు.

**- నిబందనలు ఎందుకు పాటించడం లేదు...**

పాల్వంచలోని గిరిజన బాలికల వసతి గృహం గేట్ పక్కన దిమ్మెకు "ఈ హాస్టల్ సీసీ కెమేరా పర్యవేక్షణలో ఉంది... అధికారుల అనుమతి లేకుండా ఎవరూ లోనికి రాకుడదూ... నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటారు..." అంటూ రాసిపెట్టారు. ఈ బోర్డులో రాసిన పోలీసుల ఫోన్ నంబర్లు అన్ని పాతవే. ప్రస్తుతం ఉన్న వారి నంబర్లు కావు... అయితే సదరు వార్డె భర్త రాములుకు ఎవరు అనుమతి ఇచ్చారు. వాడు ఎలా హాస్టల్ లోపలికి వస్తాడు. అంటే అతను వచ్చివెళ్లేటప్పుడు సీసీ కెమేరాలు పనిచేయవా... లేదా రికార్డు అయిన డేటా మొత్తం డిలీట్ చేసేస్తున్నారా అంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. అందరికీ కనపడేలా బోర్డు రాయించిన వారు ఎందుకు నిబంధనలు పాటించడం లేదు. అసలు పేరుకే నిబంధనలా... వాటిని అమలు చేయడం లేదంటూ పలువురు చెప్పుకుంటున్నారు.

**- విద్యార్థినులతో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న వార్డెన్ భర్త...**

పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నాడు. ప్రతీ విద్యార్థినిని తన కూతురితో సమానంగా చూసుకోవాల్సిన స్థితిలో కన్నుమిన్ను కానరాని స్థితిలో కూతురులా చూడాల్సిన విద్యార్థినులపై లైంగిక దాడికి పాల్పడుతున్నాడు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన మాస్టార్ తన వంకరబుద్ధిని బయటపెట్టాడు. బాలికల వసతి గృహంలో ప్రవేశించకూడదన్న కనీస జ్ఞానం లేకుండా రాత్రి, పగలు అన్న తేడాలు మరిచి ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్న గిరిజన బాలిక కళాశాల వసతి గృహం వార్డెన్ భర్త వ్యవహారంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విద్యార్థినులు లిఖిత పూర్వకంగా ఫిర్యాదులు చేసినా ఎవరూ నోరు మెదపడం లేదు. ఈ విషయాలు ఏవీ బయటికి రాకుండా ఉండేందుకు సదరు వ్యక్తి రూ.6 లక్షలు లంచం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఉన్నతా అధికారులు, సిబ్బంది, మీడియాకు, ఇతరులకు, విచారణకు వచ్చే వారికి కూడా డబ్బులు ముట్టజెప్పినట్లు తెలుస్తోంది. అయితే ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విద్యార్థినులు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎవరూ పట్టించుకోలేదని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. విచారణ చేస్తున్నారని చెప్పినా ఆ విచారణలో సదరు వ్యక్తి గుట్టు రట్టవుతుందా.. లేదా కాసులకు కక్కుర్తి పడిన వారు నిజాన్ని దాచి అబద్దాన్ని తెరపైకి తీసుకొస్తారో తెలియడం లేదు.

**- విచారణ నివేదికలు ఐటీడీఏ పీవోకు ఇస్తారు: చంద్రమోహన్, ఏటీడీవో, పాల్వంచ**

విచారణ ఇంకా నివేదికలు రాలేదు. అయినా ఆ నివేదికలు అన్ని పీవో సార్‌కు ఇస్తారు. నేనే వెళ్లి విచారణ చేశా. ఎవరూ ఏమీ చెప్పలేదు. విచారణకు వెళ్లిన ఇద్దరు అధికారిణులే నివేదిక ఇచ్చారు. అయితే ఈ విషయాలేమీ తన దృష్టికి రాలేదు... ఇలా సదరు ఉపాధ్యాయుడిని కాపాడేందుకు ఏటీడీవో ప్రయత్నిస్తున్నట్లు ఆయన మాటల్లోనే అర్థమవుతోంది. పాల్వంచలోనే ఉన్నా కానీ హాస్టల్‌లో ఏం జరుగుతుందో ఎందుకు ఏటీడీవోకు తెలియదు... అసలు మగవారు ఎవరు హాస్టల్‌లోనికి ప్రవేశించకూడదని రూల్స్ ఉన్నా ఈ వ్యక్తి ఎలా వెళ్తున్నాడు అని అడిగితే... నేను వెళ్లి అడిగినా విచారణలో ఎవరూ ఏమీ చెప్పడం లేదని సదరుఅధికారి మాటను దాటవేస్తు మాట్లాడుతున్నాడు.

**- కఠినంగా శిక్షించాలి : క్రాంతి, ఏఐవైఎఫ్ సహాయ కార్యదర్శి**

ఇలాంటి కీచక ఉపాధ్యాయుడిని కఠినంగా శిక్షించాలి. అసలు నిబంధనలకు విరుద్ధంగా హాస్టల్‌లోకి అనుమతిస్తున్న సదరు హాస్టల్ వార్డెన్‌పై కూడా చర్యలు తీసుకోవాలి. ఇదంతా తెలిసినా ఏం చేయాలేని అధికారిని కూడా సస్పెండ్ చేయాలి. ఉపాధ్యాయ వృత్తిలో మాయని మచ్చలా తయారైన వాడిని సమాజం నుంచి బహిష్కరించాలి. ఇలాంటి వారిని సస్పెండ్ చేసి కటకటాల పాలు చేయాలి. ఎంతో పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిని అవమానపర్చేలా తయారైన ఇలాంటి వారికి బుద్ధి రావాలన్నా, మరలా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలన్నా తగిన గుణపాఠం చెప్పక తప్పదు.

# ఐటిడిఏ ఉపాధ్యాయుల విద్యా సదస్సును విజయవంతం చేయాలి

**-టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.కిషోర్ సింగ్, ఎస్.కృష్ణ**


*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:*

గిరిజన సంక్షేమ శాఖలో పాఠశాలల మౌలిక వసతులు కల్పించాలని, ఉపాధ్యాయులు బదిలీలు ప్రమోషన్స్ చేపట్టాలని, కొత్తగా ఉపాధ్యాయ పోస్టులు నియామకం కొరకు ప్రత్యేక డిఎస్సీ వేయాలి, ఏజెన్సీ డీఈఓను నియమించాలి, కన్వర్టెడ్ అయినా ఆశ్రమ పాఠశాలలకు వెంటనే పోస్టులు మంజూరు చేయాలని, గిరిజన విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక రిజల్ట్ ఫండ్ మంజూరు చేయాలని, ఆశ్రమ పాఠశాలకు పర్మనెంట్ వార్డెన నియమించాలని, 9 నెలలుగా పెండింగ్‌లో ఉన్న మెస్ చార్జీలు విడుదల చేయాలని, మొదలగు డిమాండ్లతో గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో జూలై 9 ఆదివారం రెడ్డి సత్రం భద్రాచలంఓ జరుగుతున్న గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల జిల్లా సదస్సును విజయవంతం చేయాలని ఐటిడిఏ ఉపాధ్యాయులను, టిఎస్ యూటీఎఫ్ భద్రాద్రి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.కిషోర్ సింగ్, ఎస్.కృష్ణ పత్రిక ప్రకటన ద్వారా కోరారు.



# రెవెన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

మహబూబాబాద్, జూలై7, ప్రభాతవార్త






రెవెన్యూ సమస్యలను సాధ్యమైనంత త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ అభిలాషఅభినవ్, డేవిడ్‌లు అన్నారు. శుక్రవారం ఐడిఓసిలోని వీడియోకాన్ఫరెన్స్‌లో 59జీవో, ధరణి తదితర అంశాలపై రెవెన్యూ కమీషనర్ నవీన్‌మిట్టల్ ఉన్నతాధికారులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జీవో 59కింద ప్రభుత్వ స్థలాల్లో ఇండ్లను నిర్మించుకొని నోటీసులు ఇచ్చినవారు చెల్లింపులు చేయని పక్షంలో కట్టడాలను సత్వరమే తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. లక్షలోపు చెల్లింపు చేయని వారు 10మంది ఉన్నారని వారికి నోటీసులు ఇస్తూ ప్రజాప్రతినిధుల సహకారంతో ప్రోత్సహిస్తూ రూ.6లక్షలు కట్టిస్తామన్నారు. 10లక్షలకు పైగా చెల్లించాల్సిన 103స్థలాల క్రమబద్దీకరణకు 1924 లక్షల చెల్లింపులకు వెంటనే చర్యలు తీసుకుంటున్నామని చెల్లింపు చెయని పక్షంలో సదరు ఇంటి నిర్మాణాలు తక్షణం తొలగిస్తామన్నారు. ఎక్కువగా మహబూబాబాద్ డివిజన్‌లో ఉన్నందున సబందిత రెవిన్యూ అధికారులను చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. ధరణి సమస్యలు వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం వీడియోకాన్ఫరెన్స్‌లో కమీషనర్ నవీన్‌మిట్టల్ మాట్లాడుతూ.. అనుమతులు లేని ఇండ్ల నిర్మాణాలపై దృష్టిపెట్టాలని, 10లక్షలకు పైగా చెల్లింపులు చేసే స్థలాలకు క్రమబద్దీకరణ చేసుకొని నిర్మాణాల తొలగింపుకు తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో ఆర్డీవో కొమురయ్య, తహశీల్దార్లు ఇమ్మానియేల్, రాంప్రసాద్, వెంకటరమణ, పున్నం చందర్, డిటిశ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## కురవి ఎస్సైగా గోపి

కురవి, జూలై7, ప్రభాతవార్త



మహబూబాబాద్ టౌన్‌లో ఎస్సైగా విధులు నిర్వహించిన గోపి బదిలీపై కురవికి వచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలందరు చట్టానికి సహకరించాలన్నారు. ఎవరైనా అసాంఘిక కార్యకాలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని ఎవరికైనా సమస్య వస్తే నేరుగా పోలీస్‌స్టేషన్‌కు రావాలని, లేనిపక్షంలో 100కు డయల్ చేయాలని సూచించారు. నూతనంగా బాధ్యతలుస్వీకరించిన ఎస్సై గోపిని సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు పొగుల శ్రీనివాస్‌గౌడ్, కర్ణం రాజన్న, కన్నె వెంకన్న, తురక రమేష్, బూర్గుల కృష్ణ, అప్పాల వెంకన్నలు కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. పేద ప్రజలకు న్యాయం చేయాలని, వారికి అండగా నిలువాలని ఎస్సైని కోరారు.

## ప్రధాని మోడి దిష్టిబొమ్మ దహనం



మహబూబాబాద్ నెహ్రుసెంటర్, జూలై7, ప్రభాతవార్త

ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ అనర్హతపై స్టే కోసం వేసిన పిటిషన్‌ను గుజరాత్ హైకోర్టు విచారణకు స్వీకరించకుండా తిరస్కరించిందని ఇది మోడీ నియంత పాలనకు నిదర్శనమని మహబూబాబాద్ అర్బన్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య అన్నారు. శుక్రవారం నాయకులతో కలసి ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించడం ముమ్మాటికి రాజకీయ కక్ష్య సాదింపే కారణమన్నారు. ఇలాంటి చర్యలకు కాంగ్రెస్ నాయకులు ఎవరు భయపడరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధికార ప్రతినిధి డివై గిరి, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు తోట వెంకన్న, ఎన్‌ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు రియాజ్ అన్సారి, నీరటి లక్ష్మీనారాయణ, నర్సింగం శ్రీనివాస్, అమీర్, యాకుబ్, రామరాజు, ఉపేందర్, రాము, రాజవర్ధన్‌రెడ్డి, నవీన్, రమేష్, మనోజ్, దీపక్, బాబి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

గార్ల, జులై7 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని అమరవీరుల సెంటర్‌లో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం సంఘం జిల్లా కార్యదర్శి కొత్తపల్లి వెంకన్న సంఘం జెండాను ఆవిష్కరించారు. షెడ్యూల్ కులాల రిజర్వేషన్ వర్గీకరణ జరగాలని ఉపకులాలకు సంబందించి అన్నివర్గాలకు రిజర్వేషన్ ఫలాలు అందాలని ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించిందన్నారు. ఎస్సి రిజర్వేషన్ వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలనిడిమాండ్ చేశారు. ఈకార్యక్ర మంలో గిన్నారపు మురళి తారకరామారావు, పుట్టల వెంకటేశ్వర్లు, గణిపాకస్వామి, వి.లక్ష్మణ్, నరేష్, నిఖిల్, రామకృష్ణ, పి.వెంకన్న తదితరులున్నారు.

## కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి



మహబూబాబాద్ రూరల్, జూలై7, ప్రభాతవార్త

గ్రామపంచాయితీ కార్మికులకు కనీస వేతనంగా రూ.19వేలు ఇచ్చి వారి సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం ఎంపిడివో కార్యాలయంలో ఎదట కార్మికులు చేస్తున్న సమ్మె శిభిరాన్ని సందర్శించి వారు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా తక్కువ వేతనంగా వెట్టిచాకిరి చేయించుకుంటున్న ఈ ప్రభుత్వాలు ఇప్పటికైనా వారి గురించి ఆలోచించి సమస్యలను పరిష్కరించాలన్నారు. పెరిగిన నిత్యవసర ధరలతో చాలీచాలని వేతనాలతో కుటుంబాలు గడవక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేసి ప్రమాదభీమా సౌకర్యం ప్రతి కార్మికునికి చెల్లించాలని, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పిఎఫ్, ఈఎస్‌ఐ సౌకర్యం కల్పించాలన్నారు. తక్షణమే రాష్ట్రప్రభుత్వం వారిని పిలిచి వారి సమస్యలను పరిష్కరించాలని లేనియెడల రాబోయే రోజుల్లో పెద్దఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరికుంట్ల నాగన్న, అశోక్, సుధాకర్, విజయ్, వీరన్న, వెంకన్న, వీరస్వామి, విజయేందర్, నరేందర్, పాల్గొన్నారు.

## పిట్టల కుటుంబాన్ని పరామర్శించిన ప్రేమ్‌చంద్‌వ్యాస్

మహబూబాబాద్, జూలై7, ప్రభాతవార్త



మున్సిపాలిటి పరిధిలోని భగత్‌సింగ్ నగర్‌లో పిట్టల శేఖర్, రామారావుల మాతృమూర్తి శశికళ మరణించిన విషయం తెలిసిన వెంటనే తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ పార్లమెంటరీ కార్యదర్శి ప్రేమ్‌చంద్‌వ్యాస్ ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని ఓదార్చి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అందరితో కలసిమెలసి ఉండే మనిషి మరణం తీవ్రంగా బాధించిచదని అన్నారు. ఆయన వెంట నాయకులు తదితరులు ఉన్నారు.

## మహాసభను విజయవంతం చేయాలి

మరిపెడ, జూలై7, ప్రభాతవార్త

నేడు వరంగల్‌లో జరిగే భారతీయ జనతాపార్టీ మహాసభను విజయవంతం చేయాలని బిజెపి మరిపెడ మండల అధ్యక్షుడు గోపికృష్ణ పార్టీశ్రేణులకు పిలుపునిచ్చాడు. శుక్రవారం మండలంలోని ఎల్లంపేట గ్రామంలో ఆయన మాట్లాడుతూ.. భారత ప్రధాని నరేంద్రమోడి వరంగల్‌లోని ఫ్రెండ్స్ కళాశాల మైదానంలో నిర్వహించే భారీ బహిరంగ సభలో ప్రసంగించనున్నందున పార్టీలకతీతంగా విద్యావంతులు, పార్టీ క్రియాశీల సభ్యులు, నాయకులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బిజెపి ప్రభుత్వం ప్రజల కొరకు అమలుచేసిన సంక్షేమ పథకాలను ప్రజల చెంతకు చేర్చే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గంగాధర జనార్ధన్, సుధాకర్, జగన్ తదితరులు పాల్గొన్నారు.



## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

మహబూబాబాద్, జూలై7, ప్రభాతవార్త



మన ఊరు – మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అభిలాషఅభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించి ఆమె మాట్లాడుతూ.. మన ఊరు మన బడి పాఠశాలలో మండలాల వారిగా చేపట్టిన రెండవ దశ పనులలో భాగంగా ఎలక్ట్రికల్, ఫ్లోరింగ్, స్లాబ్, కాంపౌండ్, టాయిలెట్, డ్రైనింగ్, పెయింటింగ్ తదితర పనులు ఎంత వరకు పూర్తి అయ్యాయో అవి ఏ దశలో ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. పనులు చేపట్టిన పాఠశాలల యొక్క పురోగతి లిస్ట్‌ను పాఠశాలల ఫోటోలతో నివేదికలు ఈరోజు సాయంత్రం లోగా సమర్పించాలన్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకరావాలని, పాఠశాలల్లో పనులను నిర్ణిత సమయంలో త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రారంభానికి తయారు చేయాలని అన్నారు. ఈ సమీక్షలో పంచాయతీరాజ్ ఈఈ, ఆర్ అండ్ బి ఈఈ తానేశ్వర్, డి.ఈ.వో రామారావు, మండల విద్యాధికారులు, డ్యూయల్‌డెస్క్ ఏజెన్సీ, పెయింటింగ్ ఏజెన్సీ తదితరులు పాల్గొన్నారు.

## పది సప్లమెంటరీ పరీక్ష ఫలితాలు విడుదల

మహబూబాబాద్ రూరల్, జూలై7, ప్రభాతవార్త

పదొవ తరగతి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్ష ఫలితాలు విడుదలైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు శుక్రవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లా నుండి 699మంది బాలురు, 570మంది బాలికలు మొత్తం 1269మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా వీరిలో 493మంది బాలురు, 450మంది బాలికలు మొత్తం 943మంది ఉత్తీర్ణులు కాగా బాలురు 70.53శాతం, బాలికలు 78.95శాతంతో మొత్తంగా జిల్లాలో 74.31శాతంతో ఉత్తీర్ణత సాదించారని తెలిపారు. అలాగే రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఈ నెల 18లోగా ఎస్‌బిఐ బ్యాంకు చలానా చెల్లించి దరఖాస్తును హైద్రాబాద్ కార్యాలయానికి నేరుగా లేదా పోస్ట్ ద్వారా పంపవచ్చన్నారు. రీవెరిఫికేషన్ పొందగోరు విద్యార్థులు ప్రతి సబ్జెక్టుకు రూ.1000 చలానా చెల్లించి దరఖాస్తు ఫారం మీద ప్రధానోపాద్యాయులచే సంతకం తీసుకొని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఈ నెల 10నుండి 18లోగా సమర్పించాలన్నారు.

## భగీరథ పనులు త్వరితగతిన పూర్తిచేయాలి



మహబూబాబాద్, జూలై7, ప్రభాతవార్త

మిషన్ భగీరథ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించి త్వరితగతిన పూర్తిచేయాలని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కమీషనర్ ప్రసన్నరాణితో కలిసి పట్టణంలోని గోపాలపురం కాలనీలో ఉన్న మిషన్ భగీరథ పంప్‌హౌజ్‌ను సందర్శించి పరిశీలించారు. పంప్‌హౌజ్ నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. మోటర్ల సమస్యలు లేకుండా, నీటి సరఫరాకు ఆటంకం ఏర్పడకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. నాణ్యమైన మోటర్లు ఏర్పాటు చేయాలని, అలాగే వాటర్‌ట్యాంక్ పెండింగ్ పనులను త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట ఏఈ సురేష్, మిషన్ భగీరథ అధికారులు, ఇంజనీర్లు, వర్క్‌ఇన్‌స్పెక్టర్‌లు, సిబ్బంది ఉన్నారు.

తొర్రూరు వార్త

# ఆయిల్‌ఫామ్ సాగుకు ప్రభుత్వ ప్రోత్సహం

తొర్రూరు రూరల్, జూలై 7, (ప్రభాతవార్త)

ఆయిల్‌ఫామ్ పంట సాగుకు రాష్ట్రప్రభుత్వం ప్రోత్సహం కల్పిస్తుందని ఆయిల్‌ఫెడ్ రాష్ట్ర చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ నెల 14న మండలంలోని గోపాలగిరిలో ఆయిల్‌ఫామ్ పరిశ్రమకు శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో శుక్రవారం గ్రామశివారులోని పరిశ్రమకు కేటాయించిన భూమిన ఆయిల్‌ఫెడ్ ఉన్నతాధికారులతో కలసి పరిశీలించారు. అనంతరం ఎంపిపి తూర్పాటి చిన్నఅంజయ్య, ఆయిల్‌ఫెడ్ ఎండి సురేందర్‌రెడ్డి, జిఎం సుధాకర్‌రెడ్డిలతో కలసి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. మహబూబాబాద్ జిల్లాలో ఆయిల్‌ఫామ్‌ను ప్రోత్సహించేందుకు తొర్రూరు మండలంలోని గోపాలగిరిలో రూ.175కోట్లు వెచ్చించి 45ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్‌ఫామ్ పరిశ్రమ ఏర్పాటు చేయనున్నామన్నారు. పరిశ్రమ ఏర్పాటు వల్ల 5వేల మందికి ప్రత్యక్ష ఉపాధి లభిస్తుందన్నారు. 2025నాటికి



పరిశ్రమను అందుబాటులోకి తెచ్చేందుకు కృషిచేస్తున్నామన్నారు. ఆయిల్‌ఫెడ్‌కు రాష్ట్రప్రభుత్వం 84ఎకరాలు కేటాయించిందని గుర్తుచేశారు. సాంప్రదాయ పంటలైన వరి, పత్తిల స్థానంలో ఆయిల్‌ఫామ్ పంటను సాగుచేస్తే లాభాలు గడించవచ్చన్నారు. ఈ పంట సాగుచేసే ప్రభుత్వం ఎకరానికి రూ.30వేలు సబ్సిడి ఇవ్వడంతోపాటు బ్యాంకుల ద్వారా నాలుగేళ్లకు 1.20లక్షల రుణాన్ని రైతులకు ప్రభుత్వం ఇవ్వించనుందన్నారు. దేశవ్యాప్తంగా 70వేల కోట్ల విలువైన పామాయిల్‌ను విదేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి సూర్యనారాయణ, ఆయిల్‌ఫెడ్ మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, లింగాల వెంకటనారాయణగౌడ్, అనుమాండ్ల దేవేందర్‌రెడ్డి, సోమేశ్వర్‌రెడ్డి, తహశీల్దారు నాగేంద్రప్రసాద్, ఇట్టే శ్యాంసుందర్‌రెడ్డి, రాములు, రాకేష్, రావుల నర్సింహారెడ్డి, సర్పంచ్ ధర్మారపు శ్రీనివాసరావు, రాఘువరెడ్డి, సంపత్, ప్రమోద్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామగిరి టు ఆలేరు దొంకకు ఫార్మేషన్ రొడ్డు : జడ్పిటీసి

నెల్లికుదురు, జూలై 7, (ప్రభాతవార్త)



మండలంలోని శ్రీరామగిరి నుండి ఆలేరుకు ఉన్న దొంకకు రూ. 5లక్షలతో జిల్లా పరిషత్ నిధుల నుండి చేపట్టిన ఫార్మేషన్ రొడ్డు పనులకు స్థానిక జడ్పిటీసి మేఖపోతుల శ్రీనివాస్‌గౌడ్ చేతుల మీదుగా శుక్రవారం రొడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పిటీసి మాట్లాడుతూ....మండలంలోని శ్రీరామగిరి నుండి ఆలేరు,ఆలేరు నుండి శ్రీరామగిరికి ప్రజలు వెళ్లడానికి దూరాన్ని తగ్గించే ఈ ఫార్మేషన్ రొడ్డు నిర్మాణం చేపట్టడంతో రెండు గ్రామాల ప్రజలకు ప్రయోజనం చేకూరనుందన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్,లక్ష్మిపురం సర్పంచ్ నారాయణరెడ్డి,బండారి శ్రీనివాస్‌రెడ్డి,నల్లాని ప్రవీణ్‌రావు, కారుపోతుల సుమన్, బొల్లు లింగమూర్తి, గ్రామశాఖ అధ్యక్షులు డొనికెన శ్రీనివాస్, ఆదూరి కళాధర్‌రాజు, పొరెండ్ల సోమయ్య, సామల నర్సయ్య,రాజారాం, మడిపెద్ది బిక్షం, పొరెండ్ల గణేష్, గొల్లపెల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కుల వివక్షత పాటించిన దుండగులను శిక్షించాలి

నర్సింహులపేట, జూలై 7,(ప్రభాతవార్త)



దళితులపై కుల వివక్షత పాటించిన దుండగులను కఠినంగా శిక్షించాలని కెవిపిఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు కురంది సురేష్, మందుల యాకుబ్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ....సిద్దిపేట జిల్లా జగదేపూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో దళితులను అనేక విదాలుగా అనుచిత వాఖ్యలు చేయడంతో అవమానం భరించలేక ఎస్సై, తహశీల్దార్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం సరికాదన్నారు. ఇప్పటికైన బాద్యులపై చర్యలు తీసుకుని, మరోసారి పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు.

## మోడీ సభను విజయవంతం చేయాలి

తొర్రూరు,జూలై 07,(ప్రభాతవార్త)

వరంగల్‌లో నేడు నిర్వహించే బిజెపి బహిరంగ సభను విజయవంతం చేయాలని బిజెపి ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాషా కార్యకర్తలకు పిలుపునిచ్చారు.శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ వరంగల్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు విచ్చేస్తున్న సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగసభను పార్టీ శ్రేణులు నాయకులు,ప్రజలు జయప్రదం చేయాలని కోరారు.తొర్రూరు మండలం నుండి 2 వేల మందిని తరలించడానికి వహానాలను సిద్ధం చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు పల్లె కుమార్,పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్,రూరల్ మండల అధ్యక్షుడు బొచ్చు సురేష్,ఎస్సీ మోర్చ మహబూబాద్ పార్లమెంట్ ఇంఛార్జి అలిసేరి రవిబాబు,నాయకులు యాకయ్య,రాజేష్,రాజకుమార్,కాగు నవీన్, విజయకుమార్, చలపతి,రాజు, విస్తారక్, వినోద్‌కుమార్, నవీన్, వినయ్‌శర్మ,యాకన్న,సాయి,శివ తదితరులు పాల్గొన్నారు.



## కంటి పరీక్ష శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

తొర్రూరు,జూలై 07,(ప్రభాతవార్త)

తొర్రూరు సబ్‌పోస్ట్ ఆఫీస్ వారి సహకారంతో శరత్ మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ కంటి హాస్పిటల్స్ హన్మకొండ వారిచే శనివారం ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహిస్తున్నట్లు ఉద్యోగులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని కంఠయపాలెం రోడ్ సబ్‌పోస్ట్ ఆఫీస్ ఆవరణంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు శిబిరం నిర్వహించబడుతుందని తెలిపారు.నేత్ర సంబంధిత వ్యాధులతో బాదపడుతున్నవారు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఆపరేషన్ అవసరం ఉన్న వారికి ఉచిత రవాణా వసతి భోజన సౌకర్యం కల్పిస్తామని తెలిపారు.వివరాలకు 9133900097,9133900098,9133900054 నెంబర్‌లలో సంప్రదించాలని అన్నారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే కేసీఆర్‌కు గుణపాఠం తప్పదు

జూలూరుపాడు, జూలై 7 - (ప్రభాతవార్త):

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే కేసీఆర్‌కి గుణపాఠం తప్పదని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జాటోత్ కృష్ణ, సీపీఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు హెచ్చరించారు. పంచాయతీ రంగంలో పనిచేస్తున్న కార్మికుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా జేఏసీ ఆధ్వర్యంలో గురువారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన నిరవదిక సమ్మెలో భాగంగా 2వ రోజు జూలూరుపాడు మండల కేంద్రంలో కార్మికుల సమ్మె శిబిరాన్ని సందర్శించి కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న 50 వేల గ్రామ పంచాయతీ కార్మికుల కృషి ఫలితంగా దేశంలో గ్రామ పంచాయతీ రంగంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక అవార్డు గెలుచుకుంటుందని, అటువంటి కార్మికులకు పర్మినెంట్ చేయకుండా వేతనాలు పెంచకుండా టీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో భూక్యా రాములు, ఏదులాపురం గోపాలరావు, బానోత్ ధర్మ, యాసా నరేష్, చాంద్‌పాషా, రాయల సిద్ధ తదితరులు పాల్గొన్నారు.

## విజిలెన్స్ కానిస్టేబుల్‌ను సన్మానించిన కేటీపీఎస్ సీఈ

పాల్వంచ, జూలై 7 - (ప్రభాతవార్త):

కేటీపీఎస్ 5,6 దశల విజిలెన్స్ కానిస్టే బుల్ జి.మధుకర్‌రెడ్డిని చీఫ్ ఇంజనీర్ ఎం. ప్రభాకర్‌రావు ఘనంగా సన్మానించారు. సేఫ్టీ కమిటీ సమావేశంలో గత ఏడాది కాలంగా విజిలెన్స్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనపరుస్తూ విధులు నిర్వహించిన విజిలెన్స్ కానిస్టేబుల్ మధుకర్‌రెడ్డి జెన్కో చీఫ్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ ముత్యంరెడ్డి ఆఫీస్ నుంచి వచ్చిన ప్రశంశా పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈలు వెంకటేశ్వర్లు, జీవీ ధర్మారావు, పి.కృష్ణ, మోక్షవీర్, రామారావు, నాగయ్య, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక దినోత్సవం

నెల్లికుదురు, జూలై 7, (ప్రభాతవార్త)





ఎమ్మార్పిఎస్ 28వ వ్యవస్థాపక దినోత్సవంను శుక్రవారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో ఎమ్మార్పిఎస్ గద్దె వద్ద ఘనంగా నిర్వహించగా,జెండాను ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు తాళ్ళ వెంకన్న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మందకృష్ణ మాదిగ 1994 జులై 7న ప్రకాశం జిల్లా ఉప్పలపాడు మండల పరిధిలోని ఈదుమూడి గ్రామం నుండి ఎమ్మార్పిఎస్ ఏర్పాటు చేసి,ఏబిసిడి వర్గీకరణ సాధనకు కృషిచేస్తున్న మహానాయకుడన్నారు. 28సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా ఎమ్మార్పిఎస్ జెండాను ఎగురవేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ నాయకులు బిర్రు యాకయ్య దైద తిరుపతయ్య, పులి సోమయ్య, తీగల గుట్టయ్య, ఎల్ల మహేష్,ఘనపురం రామస్వామి,బైండ్ల సంఘం నాయకులు జిలుకర యాలాద్రితోపాటు పలువురు పాల్గొన్నారు.

## వరినారు మడులపై యాజమాన్య పద్దతులు

నర్సింహులపేట, జూలై 7, (ప్రభాతవార్త)



ప్రస్తుతం వర్షాకాలం వరి సాగుకు రైతులు సిద్ధం అవుతున్న క్రమంలో మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ మండలంలోని పడమటిగూడెం గ్రామంలో రైతులకు వరినారు మడులపై యాజమాన్య పద్దతులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఎకరాకి సరిపడే నారుమడిలో 1కేజి యూరియా,డిఏపి ఎరువులు కలిపి వేయాలని, 25 నుండి 30రోజుల్లోపు నాటు వేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రైతులు పాపిరెడ్డి, అరుణ,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.




## గూడూరు సిహెచ్‌సికి డాక్టర్లొచ్చారు

# 50 పడకలకు ప్రతిపాదనల సేకరణ

**గూడూరు, జూలై 7, ప్రభాతవార్త**

వైద్యుల లేమితో ఇబ్బందుల మధ్య నిర్వహణ కొనసాగుతున్న గూడూరు సిహెచ్‌సికి తాత్కాలింగా ఆ సమస్య కొంతమేరకు తొలిగిపోయింది. ఏజెన్సీ ప్రాంతానికి పెద్ద దిక్కుగా ఉన్న ఈ ఆసుపత్రి నిర్వహణకు 16 మంది వైద్యులు ఉండాల్సి ఉండగా మొన్నటి వరకు ముగ్గురు డాక్టర్లతోనే నెట్టుకురాగా జిల్లా అధికారులు ఈ సమస్యపై ధృష్టి సారించినట్లు తెలిసింది. డిసిహెచ్‌ఓ వెంకట్రాములు చొరవతో గూడూరు ఆసుపత్రికి కొత్తగా ఐదుగురు వైద్యులను కేటాయించినట్లు ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వీరన్న తెలిపారు. ఈమేరకు శుక్రవారం ఆసుపత్రిలోని ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ



సంబంధిత వివరాలు తెలిపారు. సిహెచ్‌సిలో వైద్యులు తక్కువ సంఖ్యలో అందుబాటులో ఉన్న విశయం మాధ్యమాల ద్వారా, స్వయం సందర్శనల ద్వారా తెలుసుకున్న డిసి హెచ్‌ఓ సానుకూలంగా స్పం దించినట్లు తెలిపారు. ఐదుగురు వైద్యులతో పాటు సిబ్బందిని కూడా నియ మించినట్లు తెలిపారు. వైద్యుల్లో ఇఎన్‌టి, పల్మనాలజిస్ట్, అనస్తే షియా నిపుణులతో పాటు ఒక జనరల్ సర్జన్, ఒకరు జనరల్ ఫిజిషన్‌లు విధుల్లో చేరినట్లు తెలిపారు. ఒక ఎఎన్‌ఎం, ఇద్దరు స్టాఫ్‌నర్సులు, ఇద్దరు ల్యాబ్ ఉద్యోగులను కూడా నియమించినట్లు తెలిపారు. అయితే వైద్యులను తాత్కాలిక ప్రాతిపదికన కేటాయించారని, అయినా వారి సేవలను సిహెచ్‌సి పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రస్తుతం 30 పడకల ఆసుపత్రిగా ఉన్న గూడూరు సిహెచ్‌సిని 50 పడకలకు పెంచేందుకు ప్రతిపాదనలు కూడా ఉన్నతాధికారులు తీసుకున్నారని, అందుబాటులో ఉన్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకు న్నారని, త్వరలో ఆ దిశగా కూడా చర్యలు ఉండబోతున్నాయని అన్నారు. తమ ఆసుపత్రికి వైద్యులను కేటాయించిన డిసిహెచ్‌ఓ వెంకట్రావలుకు సూపరిండెంట్ కృతజ్ఞతలు తెలిపారు.

# పంచాయతి సిబ్బందికి కనీస వేతనాలివ్వాలి

### గూడూరులో సమ్మెకు దిగిన కార్మికులు

**గూడూరు, జూలై 7, ప్రభాతవార్త**

గ్రామపంచాయతీలలో పని చేస్తున్న సిబ్బందికి క్యాటగిరీ వారిగా కనీస వేతనాలను ప్రకటించాలనే డిమాండ్‌తో పాటు మరి కొన్ని డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచుతూ పంచాయతి కార్మికులు సమ్మెకు దిగారు. ఈమేరకు మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలకు చెందిన సిబ్బంది శుక్రవారం నుండి మండల పరిషత్ కార్యాలయం వద్ద శిబిరం ఏర్పాటు చేసుకొని బైఠాయించారు. పంచాయతి ఉద్యోగ, కార్మిక సంఘాల జెఎసి ఆధ్వర్యంలో ఈ సమ్మె శిబిరం ఏర్పాటు చేయగా వారు మాట్లాడుతూ జిఓనం.51ని సవరించి మల్టీ పర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని, క్యాటగిరీ వారిగా రూ, 15600, 19500ల వేతనాలను అమలు చేయాలని డిమాండ్ చేసారు. పంచాయతి సిబ్బందికి గుర్తింపు కార్డులు జారీ చేయడంతో పాటు పిఎఫ్, ఈఎస్, ప్రమాదబీమా, గ్రాట్యుటీ సౌకర్యాలు వర్తింపజేయాలన్నారు. ప్రమాదాల్లో మరణించే కార్మికులకు రూ.10లక్షల ఎక్స్ గ్రేషియాను



ప్రభుత్వమే చెల్లించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేసారు. రాష్ట్ర జెఎసి సూచనల మేరకు చేపట్టిన ఈ సమ్మెను విజయవంతం చేయడానికి సిబ్బంది సహకరించాలని కోరారు. ప్లకార్డుల ద్వారా తమ డిమాండ్లను ప్రదర్శించారు. నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో జెఎసి ప్రతినిధులు బత్తుల వెంకటయ్య, ఎండి మొయినొద్దీన్, ఎ.సత్యనారాయణ, ఎ.ముత్తయ్య, ఎం. భద్రయ్య, వెంకటయ్య, అయిలయ్య, రామాచారి, బ్రహ్మయ్య, కాసిం తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్, ఎంసిపిఐయు సంఘీబావం..**

గ్రామపంచాయతి ఉద్యోగులు, కార్మికులు కొనసాగిస్తున్న సమ్మెకు కాంగ్రెస్, ఎంసిపిఐయు పార్టీల నాయకులు తమ సంఘీబావం తెలిపారు. ఈ మేరకు శుక్రవారం సమ్మె శిబిరాన్ని సందర్శించిన నాయకులు మాట్లాడుతూ పంచాయతి ఉద్యోగుల పట్ల ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్య వైఖరిని ఖండించారు. పంచాయతి ఉద్యోగుల సమ్మెకు తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. వెంటనే వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూనావత్ రమేష్ నాయక్, ఎంపిటిసి కత్తి స్వామి, శ్రీపాల్‌రెడ్డి, యాకుబ్‌పాషా, అమరేందంరెడ్డి, రసూల్, ఎంసిపిఐయు రాష్ట్ర కమిటి సభ్యుడు పానుగంటి నర్సయ్య, బానోతు లాలు

## గాజులగట్టు సర్పంచ్‌పై సస్పెన్షన్ ఎత్తివేత

### ఉపసర్పంచ్ చెక్ పవర్ పునరుద్ధరణ

**గూడూరు, జూలై 7, ప్రభాతవార్త**



మండలంలోని గాజులగట్టు గ్రామ సర్పంచ్ పడిగె వసంతపై విధించిన సస్పెన్షన్‌ను అధికారులు ఎత్తి వేసారు. అదే విధంగా రద్దు చేసిన ఉపసర్పంచ్ చెక్ పవర్‌ను పునరుద్ధరించారు. ఈమేరకు జిల్లా పంచాయతి అధికారి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసారు. పాలక వర్గం ఫిర్యాదు చేసిన కొన్ని ఆరోపణల నేపథ్యంలో గత సంవత్సరం డిసెంబర్ మాసంలో సర్పంచ్ పడిగె వసంతను సస్పెండ్ చేస్తూ అప్పటి జిల్లా పంచాయతి అధికారి ఉత్తర్వులు జారీ చేసారు. పంచాయతి నిధులకు సంబంధించిన ఫిర్యాదులు కావడంతో ఉపసర్పంచ్ ఎలికట్టె వెంకన్నకు ఉన్న చెక్కు జాయింట్ సిగ్నేచర్ పవర్‌ను తొలిగిస్తూ కూడా ఉత్తర్వులు జారీ చేసారు. ఆ తర్వాత పరిపాలనా పరమైన అవసరాల నేపథ్యంలో పంచాయతి 7వ వార్డు సభ్యురాలు సంగెపు అరుణను ఇంచార్జి సర్పంచ్‌గా నియమించగా చెక్ జాయింట్ సిగ్నేచర్ పవర్‌ను 1వ వార్డు సభ్యురాలు జనగం కోమలకు అప్పగించారు. ఈ మధ్యకాలంలో నిర్వహించిన విచారణ, సర్పంచ్ సమర్పించిన సమాధానలను పరిగణలోకి తీసుకోవడమే కాకుండా సస్పెన్షన్ కాలం (ఆరు మాసాలు) కూడా పూర్తి కావడంతో సర్పంచ్‌గా పడిగె వసంతకు తిరిగి భాధ్యతలు అప్పగిస్తూ జిల్లా పంచాయతి అధికారి (ఆర్‌సినం 64/2022/ఎ3, తేదీ 3.7.2023)జారీ చేసిన ఉత్తర్వులను శుక్రవారం అందుకున్నారు. స్థానిక అధికారులను కలిసి సదరు ఉత్తర్వులను అందజేసిన పడిగె వసంత ఈనెల 10న సర్పంచ్‌గా భాధ్యతలు చేపట్టనున్నట్లు తెలిసింది. కాగా సర్పంచ్‌పై సస్పెన్షన్ ఎత్తివేత, ఉపసర్పంచ్ జాయింట్ సిగ్నేచర్ పునరుద్ధరణ పట్ల కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్‌తో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేసారు.

## రాహుల్‌పై కక్ష సాధింపు ధోరణి తగదు

### కేసముద్రంలో కాంగ్రెస్ ధర్నా



**కేసముద్రం, జూలై 7, ప్రభాతవార్త**

ఎఐసిసి నేత రాహుల్‌గాంధీపై కేంద్ర ప్రభుత్వ కక్షసాధింపు ధోరణికి పాల్పడడం హేయమైన చర్య అని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు అన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కేసముద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ భారత్‌జోడో యాత్రలో యావత్ భారతదేశాన్ని ఏకం చేసే దిశలో రాహుల్‌గాంధీ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. కేంద్రంలోని బిజెపి దేశాన్ని అన్ని రంగాల్లో తిరోగమన దిశగా నడిపిస్తున్నదని ఆరోపించారు. స్వయం ప్రతిపత్తి కలిగిన న్యాయ వ్యవస్థను బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నదన్నారు. రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వంపై విధించిన అనర్హత వేటు విశయంలో న్యాయ విచారణకు అనుమతించని తీరు ఇందుకు అద్ద పడుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ టిపిసిసి సభ్యుడు దస్రునాయక్, పార్టీ నాయకులు చిరగాని సారయ్య, గోపాల వెంకట్‌రెడ్డి, కీర్తి సురేందర్, కత్తెరశాల శ్రీను, ఎంపిటిసి బాలు, శంకర్, వసంతరావు, చిన్నవెంకన్న, సంపత్, రాంబాబు, తాజుద్దీన్, సుధాకర్, విక్కి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ హక్కు పత్రాలివ్వాలి

**కేసముద్రం, జూలై 7, ప్రభాతవార్త**



గిరిజనులు, గిరజ నేతరుల అన్న తేడా లేకుండా అర్హులైన పేద పోడు రైతుల ందరికీ హక్కు పత్రాలు జారీ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు గునిగంటి రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. కేసముద్రంలో శుక్రవారం నిర్వహించిన సిపిఎం మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత అనేక సంవత్సరాలుగా పోడు వ్యవసాయం చేసుకుంటూ జీవితాలు గడుపుతున్న గిరిజనేతర పేద రైతులు ఎటువంటి హక్కు పత్రాలు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విశయంలో చిత్తశుద్ధితో వ్యవహరించి మాటల ప్రభుత్వంగా కాకుండా చేతల ప్రభుత్వంగా నిరూపించుకోవాలన్నారు. పోడుభూములకు హక్కు ప త్రాల సాధన కొరకు పార్టీ ఆద్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నామని హక్కు పత్రాలు పొందని పోడు రైతులందరూ పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మోడం వెంకటేశ్వర్లు, మారుతినేని పాపారావు, చాగంటి కిషన్, కావటి నరసయ్య, గొడిశాల వెంకన్న, జల్లే జయరాజ్, సావిత్ర పాల్గొన్నారు.

## సిఎంకు పోస్టుకార్డులు పంపిన గిరిజన రైతులు

**గూడూరు, జూలై 7, ప్రభాతవార్త**



ధరణి ద్వారా రెవెన్యూ రికార్డులలో తమ పేర్లను తొలిగించిన అధికా రులు తిరిగి రికార్డులలో చేర్చే విధంగా చర్యలు చేపట్టాలని సిఎం కెసిఆర్‌ను కోరుతూ మండలంలోని లైన్‌తండాకు చెందిన పలువురు గిరిజన రైతులు శుక్రవారం పోస్టు కార్డులు పంపించారు. మండలంలోని సీతానాగారం రెవెన్యూ గ్రామ శివారులో తండాకు చెందిన 100 మంది రైతులు సాగు చేసుకుంటున్న 277 ఎకరాల వ్యవసాయభూములు 1955 నుండి 2003 వరకు వారి పేరనే రెవెన్యూ రికార్డులలో పట్టా కాలంలో ఉండేవని, ధరణి అమలు చేసిన తర్వాత పట్టేదారు కాలంలో తమ పేర్లు మాయమయ్యాయని రైతులు తెలిపారు. ఇదే ఆరోపణలతో పది రోజుల క్రితం లైన్‌తండా రైతులు వారు సాగు చేసుకుంటున్న వ్యవసాయభూముల్లో ఆందోళన చేపట్టారు. తమ పోరాటంలో తదుపరి చర్యలలో భాగంగా శుక్రవారం పోస్టుకార్డు ఉద్యమానికి తెరలేపారు. తండా నుండి గూడూరు తపాలా కార్యాలయం వరకు ఉత్తరాలతో తరలివచ్చిన రైతులు వాటిని పోస్టు బాక్సుల్లో వేసారు. ఈ సందర్భంగా రైతులు సూర్య, బన్సీ, రవి, ధావు, కస్నా మాట్లాడుతూ తమ తండా రైతుల సమస్యలపై సిఎం ధృష్టి సారించి తమకు న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేసారు.

# తెలంగాణలో కాశాయం జెండా ఎగురవేస్తాం

కుటుంబ పాలనకు చరమగీతం పాడాలి
బిజెపి దుష్ప్రచారాన్ని తెలంగాణ ప్రజలు నమ్మరు
కలిసేది కాంగ్రెస్, బిఆర్ఎస్
కేసిఆర్‌తో యుద్ధమే
రాష్ట్ర బిజెపి నూతన అధ్యక్షుడు కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి



ప్రభాతవార్త- హన్మకొండ: తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం కుటుంబ అవినీతి వర్సెంటేజ కమీషన్ల నియంత పాలన కొనసాగుతుందని కేసిఆర్ కుటుంబ పాలనకు తెలంగాణ ప్రజలు చరమగీతం పాడటానికి సిద్దంగా ఉన్నారని బిజెపి రాష్ట్ర నూతన అధ్యక్షులు కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. నేడు ఓరుగల్లు పర్యటన సందర్భంగా హన్మకొండ సుబేదారి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో జరుగు మోదీ బహిరంగ సభ ఏర్పాట్లను స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి పరిశీలించారు. అనంతరం హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ చారిత్రాత్మకమైన నేపథ్యం కలిగిన హైదరాబాద్ రాష్ట్ర రాజధాని తర్వాత అతిపెద్ద రెండో నగరంగా పిలువబడే ఓరుగల్లుకు 30 సంవత్సరాల తర్వాత మొట్టమొదటగా పీఎం మోడీ రావడం చారిత్రాత్మకమని కిషన్‌రెడ్డి అభివర్ణించారు. తెలంగాణలో రాజ్యమేలుతున్న కల్వకుంట్ల కుటుంబానికి రాబోయే రాష్ట్ర శాసన సభ ఎన్నికల్లో స్వస్తి పలుకాలని ఈ ఓరుగల్లు బహిరంగ సభ వేదిక ద్వారా తెంగాణ ప్రజలను ప్రధాని నరేంద్రమోడీ పిలువునివ్వనున్నట్లు కిషన్‌రెడ్డి వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు బిజెపి పార్టీపై దుష్ప్రచారం చేస్తున్నాయని తాము ఏ పార్టీతో కలిసేది లేదని ఒంటరిగానే పోటీ చేస్తామని తమ బిజెపి పార్టీ కేసిఆర్‌తో పోరాటం చేస్తుందని కిషన్‌రెడ్డి అన్నారు. బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటే అని తెలంగాణ ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని అట్టి దుష్ప్రచారాలను బిజెపిపై విషం కక్కే వారి మాటలను నమ్మవద్దని గతంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు మాత్రమే కలిసి ఎన్నికల్లో పోటీ చేశాయని కిషన్‌రెడ్డి గుర్తు చేశారు. ప్రధాని నరేంద్రమోడి నేతృత్వంలో భారతదేశం ఆర్థికంగా ఐదవ స్థానంలో నిలిచిందని బ్రిటన్, రష్య, యూకే దేశాలను వెనకకు నెట్టి దేశంలో విప్లవాత్మకమైన నూతన మార్పులకు మోడి శ్రీకారం చుట్టారని ప్రపంచ దేశాలు సైతం భారతదేశంలో మోడీ పాలనకు కితాబు ఇస్తున్నారని కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు అన్ని రాష్ట్రాలను సమదృష్టితో చూస్తూ రాష్ట్రాల సమగ్రాభివృద్ధే ధ్యేయంగా మోడి సర్కార్ పనిచేస్తుందని ఇందులో భాగంగానే వరంగల్ నగరాన్ని స్మార్ట్‌సిటీగా ప్రకటించడం జరిగిందని ఓరుగల్లు నగరాభివృద్ధికి, జాతీయ రహదారులకు వందల కోట్ల నిధులను కేంద్రం కేటాయించిందని హైదరాబాద్ నగరం తర్వాత శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఓరుగల్లుపై కేంద్రం ప్రత్యేక దృష్టి సారించిందని అందులో భాగంగానే స్థానిక నిరుద్యోగులకు అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో అనేక రాష్ట్రాలకు కూడలి అయిన ఖాజీపేట రైల్వే జంక్షన్‌పై ప్రత్యేక దృష్టి సారించి రైల్ వ్యాగన్ల తయారి పరిశ్రమను కేంద్రం మంజూరి చేయడంతో పాటు టెక్స్‌టైల్ పార్కుకు, జాతీయ రహదారుల నిర్మాణానికి వందల కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న పనులకు పీఎం మోది నేడు శంకుస్థాపన చేయనున్నట్లు కిషన్‌రెడ్డి తెలిపారు. శంకుస్థాపన అనంతరం బిజెపి పార్టీ ఏర్పాటు చేసే భారీ బహిరంగ సభలో ప్రధానమంత్రి మోడి పాల్గొని ప్రసంగించనున్నారని ఈ భారీ బహిరంగ సభకు ప్రజలు భారీ ఎత్తున కదిలివచ్చి విజయవంతం చేయాలని కేంద్రమంత్రి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి ఓరుగల్లు ప్రజానికానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, హన్మకొండ బిజెపి పార్టీ అధ్యక్షురాలు రావు పద్మ, రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి రాకేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మార్తినేని ధర్మారావు, వన్నాల శ్రీరాములు, మొలుగూరి బిక్షపతి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి సదానందం, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



# బియ్యం లెక్కల వివరాలను పక్కాగా మెయింటైన్ చేయ్యాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా
అన్నపూర్ణ రైస్ మిల్లును ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



కాటారం, జూలై 7, ప్రభాతవార్త
రైస్ మిల్లర్లు రబీ, ఖరీఫ్‌లలో కొనుగోలు చేసిన వరిధాన్యం స్టాక్ రిజిస్టర్‌లు రవాణా చేసిన బియ్యం లెక్కల వివరాలను పక్కాగా మెయింటైన్ చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. శుక్రవారం కాటారం మండలంలోని అన్నపూర్ణ రైస్ మిల్లును కాటారం తాసీల్దార్ ఎల్ జివాకర్ రెడ్డితో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మిల్లు యొక్క స్టాక్ సామర్థ్యాన్ని, రిజిష్టర్‌లను తనిఖీ చేశారు. మిల్లు పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు, మురుగునీరు నిల్వకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వర్షాకాలంలో దోమల వల్ల వచ్చే రోగాలతో జాగ్రత్తగా ఉండాలని మిల్లులో పని చేసే కార్మికులకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మిల్లు యజమానులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రతి వారం వచ్చి మిల్లులో స్టాక్ రిజిష్టర్‌లను తనిఖీ చేయాలని కలెక్టర్ తాసీల్దార్ జివాకర్ రెడ్డిని ఆదేశించారు. ఈతనిఖీలో వారితో పాటు రైస్ మిల్లు యజమాని, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి పర్యటనకు భారీ బందోబస్తు

వరంగల్ పోలీస్ కమీషనర్ డా.రంగనాథ్



ప్రభాతవార్త- హన్మకొండ: వరంగల్ జిల్లాలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ పర్యటన బందోబస్తు 3500 వేళ మందితో ఏర్పాట్లు చేస్తున్నామన్నాని సెంట్రల్ బలగాలు అదనపు మూడెంచల బందోబస్తు, డీఐజి, సీపీ, ఎస్పీలు అడిషనల్, డీసీపీ, ఏసీపీ, సిఐ, ఎస్ఐ, పోలీస్ సిబ్బంది సెక్షన్ 30 ప్రకారం ఎవరు సమావేశాలు, సభలు పెట్టవద్దు. ఎక్కడైనా డ్రోన్లును ఉపయోగిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ డ్రైవర్షన్ ఉంటుందన్నారు. నేడు టౌన్ ప్లానింగ్ పరీక్షలు ఉన్నాయి. పరక్ష రాసే అభ్యర్థులు ఏదైనా ఇబ్బంది ఉంటే చెప్పాలన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులకు పరీక్ష సెంటర్ల పంపించే ఏర్పాట్లు చేశామన్నారు.

# విభజన హామీలు నెరవేర్చకుండా పర్యటించే హక్కు లేదు

కూనంనేని సాంబశివరావు

ప్రభాతవార్త- హన్మకొండ: రాష్ట్ర విభజన హామీలు అమలు చేయని ప్రధాని నరేంద్రమోడీకి తెలంగాణలో అడుగు పెట్టే అర్హత లేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. వరంగల్‌లో ఈ నెల 8నన ప్రధాని నరేంద్రమోడి పర్యటన నేపథ్యంలో మోడీ పర్యటనను నిరసిస్తూ సిపిఐ హనుమకొండ వరంగల్ జిల్లా సమితిల ఆధ్వర్యంలో శుక్రవారం హనుమకొండ భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ కార్యాలయం నుండి ఏకశిల పార్క్ వరకు ప్రదర్శన నిర్వహించిన అనంతరం ఏకశిల పార్కు ఎదుట వందలాది మంది సిపిఐ కార్యకర్తలతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ విభజన చట్టంలో పేర్కొన్న హామీలు అమలు చేయకుండా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేసిందని అన్నారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారంలో ఉక్కు పరిశ్రమ, ములుగులో గిరిజన విశ్వవిద్యాలయంతో పాటు రాష్ట్రంలోని కాళేశ్వరం సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వలేదని అన్నారు. నేడు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఇప్పటికే కాజీపేటలో ఉన్న పీరియాడికల్ వ్యాగన్ ఓవర్ హోలింగ్ వర్క్ షాపు స్థానంలో వ్యాగన్ రిపేర్ సెంటర్ అని, తాజాగా వ్యాగన్ మ్యాని ఫ్యాక్చరింగ్ యూనిట్ అని చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహారాష్ట్ర లాతూర్‌లో, గుజరాత్‌లో కోచ్ ఫ్యాక్టరీలను ఏర్పాటు చేశారని విభజన చట్టంలో పేర్కొన్న కోచ్ ఫ్యాక్టరీని కాజీపేటలో ఎందుకు నెలకొల్పలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ హనుమకొండ రవంగల్ జిల్లా కార్యదర్శులు కర్రె బిక్షపతి,, మేకల రవి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి మద్దెల ఎల్లేష్ రాష్ట్ర సమితి సభ్యులు మారుపాక అనిల్ తదితరులు పాల్గొన్నారు.





# తండాలను మరింత అభివృద్ధి చేస్తా

రూ.90లక్షల నిధులతో మన ఊరు-మనబడి
రూ.30లక్షలతో సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం
ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికిన తండావాసులు

సీరోలు, జూలై7, ప్రభాతవార్త
మండలంలోని కాంపెల్లి శివారు పలు తండాల్లో ఎమ్మెల్యే రెడ్యానాయక్ పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. శుక్రవారం మండలంలోని కాంపెల్లి శివారు ఉదావత్‌తండా, తునికిచెట్టుతండా, వలుగుబోడుతండాలో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్తగా ఏర్పడిన గ్రామపంచాయతీలకు రూ.30లక్షల వ్యయంతో సిసిరోడ్డు నిర్మాణ పనులను శంకుస్థాపన చేశామన్నారు. అదేవిధంగా రూ. 90లక్షల వ్యయంతో మన ఊరు-మనబడి కార్యక్రమంలో పాఠశాలలకు మారామత్తులు చేయించడం జరుగుతుందన్నారు. తండాల్లో పర్యటిస్తున్న నేపథ్యంలో గిరిజనుల నృత్యాలు చేస్తూ స్వాగతాలు పలికారు. అదేవిధంగా పలు తండాల్లో ఇల్లులేని నిరుపేదలకు 150 డబుల్‌బెడ్‌రూం ఇళ్లను మంజూరిచేసినట్లు తెలిపారు. తండాల్లో ప్రతి సమస్యను పరిష్కరించడంతోపాటు ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి వచ్చే ఎన్నికల్లో మరల తనను గెలిపించాలని గిరిజనులను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుగులోతు పద్మావతిరవినాయక్, మార్కెట్‌కమిటీ మాజీ చైర్మన్ బజ్జూరి ఉమాపిచ్చిరెడ్డి, తోట లాలయ్య, వైస్ ఎంపిపి దొంగలి నర్సయ్య, పెద్ది వెంకన్నగౌడ్, కాంపెల్లిసొసైటి చైర్మన్ కొండపల్లి శ్రీదేవి, ఎంపిటిసి బోజ్యానాయక్, ముండ్ల రమేష్, పలు గ్రామాల సర్పంచ్‌లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

